ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL/26/A2455

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 01 సంచిక : 105
శనివారం 15 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన ఫైర్ వాహనాలకు జెండా ఊపిన సీఎం చంద్రబాబు

వీటిలో ఫైర్ ఫైటింగ్ వాహనాలు, వాటర్ బౌజర్లు, క్విక్ రెస్పాన్స్ వెహికల్స్ ఉన్నాయి

మూడు దశల ఆధునీకరణ ప్రణాళికలో భాగంగా రెండో విడతలో ఈ వాహనాల కొనుగోలు

ప్రమాదాలకు వేగంగా స్పందించి ఆస్తి, ప్రాణనష్టాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 14)

ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక శాఖను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాజధాని అమరావతిలోని సీడ్ యాక్సెస్ రోడ్డులో శుక్రవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.40 కోట్ల విలువైన 58 అధునాతన అగ్నిమాపక వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రంలో అగ్నిప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు మరింత వేగంగా, సమర్ధవంతంగా స్పందించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టారు.కొత్తగా సమకూర్చిన ఈ వాహనాల్లో గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో సేవలు అందించేందుకు 25 అధునాతన ఫైర్ ఫైటింగ్ వాహనాలు, భారీ ప్రమాదాల సమయంలో నిరంతరాయంగా నీటిని సరఫరా చేసేందుకు 14,000 లీటర్ల సామర్థ్యం గల 20 వాటర్ బౌజర్లు ఉన్నాయి. వీటితో పాటు ఇరుకైన, రద్దీ ప్రదేశాల్లోకి వేగంగా చేరుకునేందుకు 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ వాహనాలను కూడా అందుబాటులోకి తెచ్చారు. ఈ వాహనాలను 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేశారు.అగ్నిమాపక శాఖను ఆధునికీకరించేందుకు ప్రభుత్వం మొత్తం మూడు దశల్లో రూ.252.86 కోట్లతో ప్రణాళికను అమలు చేస్తోంది. తొలి దశలో భాగంగా ఇప్పటికే రూ.33 కోట్లతో 65 వాహనాలను అందుబాటులోకి తీసుకురాగా, తాజా ప్రారంభోత్సవం రెండో దశకు చెందింది. మూడో దశలో మరిన్ని వాహనాలతో పాటు అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయనున్నారు. వాహనాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త ఫైర్ స్టేషన్ల నిర్మాణం, 36 పాత స్టేషన్ల ఆధునికీకరణ పనులు కూడా జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకటరమణ, ▶ 2లో




## ఐదేళ్లలో ఉద్యోగాలివ్వని జగన్.. ఇప్పుడు డీఎస్సీపై లేనిపోని డ్రామాలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 14)

ఐదేళ్ల పాలనలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా, కనీసం డీఎస్సీ నోటిఫికేషన్ వేయని వైసీపీ నేతలు ఇప్పుడు డీఎస్సీ అక్రమాల పేరుతో నిత్యం రాజకీయ డ్రామాలు ఆడుతున్నారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ▶ మిగతా 2లో

## తొలి మెట్టు.. అదిరేట్టు



సీడ్‌యాక్సెస్ రోడ్డు ప్రారంభోత్సవం
తరలివచ్చిన రాజధాని రైతులు
రైతులే అతిథులు... డప్పు వాయిద్యాలతో మహిళల నృత్యాలు...
ఆనందోత్సాహాల నడుమ బాణసంచా కాల్పులు..
జై అమరావతి నినాదాలు... రాజధాని రైతుల సంబరాలు....
ఉండవల్లి పరిసర ప్రాంతాల్లో గురువారం ఆవిష్కృతమైన
అద్భుత క్షణాలవి...
ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల నివాస భవనాలు పరిశీలిస్తూ...

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 14)

ప్రజా రాజధాని అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రోడ్డు, స్టీల్ వంతెనను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించడంతో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. కార్యక్రమం ఆద్యంతం కోలాహలంగా సాగింది. వైకాపా ఐదేళ్ల పాలనలో రాజధాని నిర్మాణం పడకేయగా.. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులను పట్టాలెక్కించింది. తొలుత సీడ్ యాక్సెస్ రోడ్డు రెండో దశను పూర్తి చేసింది. ఈ రోడ్డు ప్రారంభం కావడంతో అమరావతి రైతుల కళ్లల్లో ఆనందం తొణికిసలాడింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన చంద్రబాబుకు రాజధాని రైతులు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు డప్పులు వాయిస్తూ.. నృత్యాలు చేస్తూ.. పూలు చల్లుతూ.. పచ్చ కండువాలను గిరగిరా తిప్పుతూ.. ఆయన్ను ఆహ్వానించారు. మిఠాయిలు పంచి సందడి చేశారు. ▶ మిగతా 2లో

## ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిన దేశ విభజన



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 14)

దేశ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆ విభజన కారణంగా నష్టపోయిన బాధితుల ధైర్యాన్ని ప్రధాని కొనియాడారు. ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజున భారత ప్రభుత్వం 'పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డే'ను నిర్వహిస్తోంది. దేశ విభజన, సామూహిక వలసల అనంతరం జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా 2021 నుంచి కేంద్రం దీనిని పాటిస్తోంది. ▶ మిగతా 2లో

## గ్రూప్-1 నియామకాల్లో అవకతవకలకు జగనే బాధ్యుడు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 14)



వైకాపా ప్రభుత్వంలో గ్రూప్-1 నియామకాల్లో జరిగిన అవకతవకలకు వైకాపా అధినేత జగనే ప్రధాన బాధ్యుడని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి విమర్శించారు. జవాబుపత్రాల అడ్డగోలు మూల్యాంకనంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. "అర్హత లేని వ్యక్తులతో గ్రూప్-1 జవాబుపత్రాల్ని మూల్యాంకనం చేయించారు. చీఫ్ ఎగ్జామినర్లు జవాబుపత్రాల్లో మార్కుల్ని ఇష్టానుసారం మార్చేశారు. అడ్డగోలుగా మార్కులు తగ్గించడం, పెంచడం చేశారు. ఇలాంటి అక్రమాలు కోకొల్లలు" అని స్వామి మండిపడ్డారు. అత్యంత పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వైకాపా నాయకులు.. గ్రూప్-1 నియామకాలపై ఏర్పాటైన సిట్ నివేదికలో తేలిన అంశాలపై సమాధానం చెప్పాలని కోరారు.

## ప్రభుత్వం చెరుకు రైతుల నడ్డి విరుస్తోంది..

ఫ్యాక్టరీల మూసివేతకు కుట్ర: గుడివాడ అమర్‌నాథ్

చెరుకు రైతుల బకాయిలను చెల్లించాలని డిమాండ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 14)



కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగ అనే విధంగా పాలన సాగిస్తూ చెరుకు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో ఉన్న చక్కెర కర్మాగారాలను మూసివేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు.ఏటికొప్పాక, తాండవ, భీమసింగి వంటి సహకార చక్కెర ఫ్యాక్టరీలను మూసివేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అమర్‌నాథ్ ఆరోపించారు. రైతులను ఆదుకుంటున్నామంటూ నలుగురు మంత్రులతో కమిటీ వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏకైక సహకార చక్కెర కర్మాగారంగా నడుస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి రైతులు ▶ 2లో

## ఇరాన్ పోరులో అమెరికా బలగాల్లో మనోధైర్య సమస్య?.. స్పందించిన రక్షణ మంత్రి

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, ఆగస్టు 14)

ఇరాన్‌తో సైనిక ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో, హార్మూజ్



జలసంధిపై అమెరికా నియంత్రణ సాధించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో అమెరికా దళాలలో మనోధైర్యం క్షీణిస్తోందన్న కథనాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కథనాలను అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ తీవ్రంగా ఖండించారు. ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'లో పరిస్థితులు క్షీణించాయంటూ వస్తున్న కథనాలు ▶ మిగతా 2లో

## ఆరోగ్య సమస్యల కట్టడికి జాయింట్ టాస్క్‌ఫోర్స్

సీఐఐ సదస్సులో మంత్రి సత్యకుమార్ యాదవ్




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 14)

రాష్ట్రంలో స్థూలకాయం, అసంక్రమిత వ్యాధుల కట్టడికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇందులో భాగంగా కీలక శాఖలతో జాయింట్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఆధ్వర్యంలో 'ఆంధ్రప్రదేశ్‌లో ఒబెసిటీ, మెటబాలిక్ హెల్త్‌పై బహుళ భాగస్వాముల సదస్సు'ను గురువారం విజయవాడలో నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ 'సీఐఐ సదస్సులో నిపుణుల చేసే సిఫార్సులు సమీక్షించి, సీఎం దృష్టికి తీసుకెళ్లి అమలుకు చర్యలు తీసుకుంటాం' అని మంత్రి పేర్కొన్నారు. దేశమంతా వర్తించేలా సమగ్ర నమూనా: సీఐఐ ఆరోగ్య సంరక్షణ విభాగం ప్రధాన సలహాదారు డాక్టర్ శుభ్రాంసింగ్ మాట్లాడుతూ 'కొవిడ్ నేర్పిన పాఠాలతో పరిశ్రమల లాభాల గురించే కాకుండా ప్రజారోగ్యంపైనా దృష్టి సారించింది. ▶ మిగతా 2లో

మొదటి పేజీ తరువాయి

# 58 ఆధునిక అగ్నిమాపక వాహనాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు..

ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు వాహనాల పనితీరు, ప్రత్యేకతలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రమాదాలకు త్వరితగతిన స్పందించి, ప్రాణ, ఆస్తినష్టాన్ని నివారించడమే లక్ష్యంగా ఈ ఆధునికీకరణ చేపట్టినట్లు వారు తెలిపారు.

# ప్రభుత్వం చెరుకు రైతుల నడ్డి విరుస్తోంది..

సుమారు రూ. 30 కోట్ల విలువైన చెరుకును సరఫరా చేసినా, ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారు.రైతులే ఈ చక్కెర పరిశ్రమలలో ప్రధాన వాటాదారులని స్పష్టం చేసిన ఆయన, సెప్టెంబర్ నాటికి చెరుకు రైతుల బకాయిలన్నింటినీ చెల్లించాలని డిమాండ్ చేశారు. చెరుకు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు, చక్కెర కర్మాగారాల మనుగడ కోసం వైసీపీ తరఫున క్షేత్రస్థాయిలో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి అమర్‌నాథ్ స్పష్టం చేశారు.

# ఇరాన్ పోరులో అమెరికా బలగాల్లో మనోధైర్య సమస్య?.. స్పందించిన రక్షణ మంత్రి

పూర్తిగా వాస్తవ దూరమని ఆయన స్పష్టం చేశారు. అయితే, మధ్యప్రాచ్యంలో ఇరాన్‌పై సుదీర్ఘంగా సాగుతున్న వైమానిక, నావికా దాడులు, కఠినమైన వాతావరణ పరిస్థితుల వల్ల అమెరికా వైమానిక, నావికా బలగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నట్లు అసోసియేటెడ్ ప్రెస్ వర్గాలు వెల్లడించాయి. హర్మూజ్ జలసంధి మార్గం ద్వారా వాణిజ్య నౌకల రాకపోకలను పునరుద్ధరించామని ట్రంప్ పేర్కొనగా... అమెరికా విధించిన ఆంక్షలు, దిగ్బంధనాన్ని అధిగమించేందుకు ఇరాన్ భద్రతా సవాళ్లను విసురుతూనే ఉంది. ఈ తరుణంలో మిలిటరీ దళాల్లో సరైన వసతులు, నిద్రలేమి, మానసిక ఒత్తిడికి సంబంధించి వస్తున్న వార్తలను అమెరికా రక్షణ శాఖ 'అతిశయోక్తి'గా అభివర్ణించింది.

# తొలి మెట్టు.. అదిరేట్టు

పదేళ్ల ఎదురుచూపులు ఫలించాయని. రాజధానికి రాచబాట మొదలైందంటూ ఆనందం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాస భవనాల్లో లోపలి భాగం

'సీడ్‌యాక్సెస్ రోడ్డు ప్రారంభంతో విజయవాడ, గుంటూరు, మంగళగిరి ప్రాంతాల నుంచి రాజధానికి రయ్‌రయ్‌మంటూ వేగంగా చేరుకోవచ్చు. పాత హైవేల నుంచి నేరుగా హైకోర్టు, అసెంబ్లీ, అమరావతి కోర్ క్యాపిటల్‌కు తక్కువ సమయంలోనే వెళ్లొచ్చు.

'సీడ్ యాక్సెస్ రహదారి నిర్మాణానికి భూములిచ్చిన రైతులు ఎక్కువగా తరలివచ్చారు. వారి త్యాగాలను గుర్తించిన ప్రభుత్వం అతిథులుగా గౌరవించింది. రాజధానికి భూములిచ్చినవారిలో ఇద్దరు రైతులను వేదిక మీదకు ఆహ్వానించి వారికి విలువ ఇచ్చింది. సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడినంతసేపు చప్పట్లు, ఈలలతో హర్షధ్వానాలు వ్యక్తం చేశారు.

'స్టీల్ వంతెనపై నడిచి వెళ్లిన చంద్రబాబు... ఎటు చూసినా రంగురంగుల మొక్కలు, కృష్ణమ్మ పరవళ్లతో ఆహ్లాదకర వాతావరణం కనిపిస్తోందంటూ పులకించిపోయారు. రైతులతో కలిసి అడుగులేస్తూ.. ప్రకృతి అందాలను ఆస్వాదించారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో సీడ్ యాక్సెస్ రహదారిపై ఫొటోలు దిగారు.

రాజధానిలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ భవనాలను సీ.ఎం సాధారణ పరిపాలన శాఖకు అప్పగించటంతో రాజధాని ప్రాంతం కోలాహలంగా మారింది.మంత్రులు నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎంపీ భాష్యం రామకృష్ణ, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్‌కుమార్, కొటికలపూడి శ్రీనివాసరావు, మున్సిపల్ పరిపాలన విభాగం ప్రత్యేక కార్యదర్శి సురేష్‌కుమార్, సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు, కలెక్టర్ సాయికాంత్‌వర్మ, ఏడీసీఎల్ ఛైర్‌పర్సన్ లక్ష్మీపార్థసారథి, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు గుత్తికొండ ధనుంజయరావు, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య పాల్గొన్నారు.

ఏడాదిలోపే ప్రధాన రహదారులు పూర్తి
– విజయరామరాజు, సీఆర్డీఏ కమిషనర్

సీఎం చంద్రబాబు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా స్టీల్ వంతెన, సీడ్ యాక్సెస్ రహదారిని అందుబాటులోకి తెచ్చాం. మూడు నెలలు ఎంతో శ్రమించి స్టీల్ వంతెన నిర్మాణం పూర్తి చేశాం. సహకరించిన రైతులు, యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు. మూడోదశ నిర్మాణంలో భాగంగా మణిపాల్ ఆసుపత్రి ప్రాంతంలో జాతీయ రహదారి అనుసంధానానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. నిర్మాణంలో ఉన్న రహదారులను వచ్చే ఆరు నెలల నుంచి ఏడాదిలోపు పూర్తి చేస్తాం.

# ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిన దేశ విభజన

జవాబుపత్రాల్లో మార్కుల్ని ఇష్టానుసారం మార్చేశారు. అడ్డగోలుగా మార్కులు తగ్గించడం, పెంచడం చేశారు. ఇలాంటి అక్రమాలు కోకొల్లలు" అని స్వామి మండిపడ్డారు. అత్యంత పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వైకాపా నాయకులు.. గ్రూప్‌-1 నియామకాలపై ఏర్పాటైన సిట్ నివేదికలో తేలిన అంశాలపై సమాధానం చెప్పాలని కోరారు.

దోహదపడ్డారు. సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించడానికి, వికసిత్ భారత్ నిర్మాణానికి సమష్టిగా కృషిచేసేలా వారి జీవితాలు మనందరికి స్ఫూర్తినిస్తాయి" అని మోదీ పేర్కొన్నారు.

# ఐదేళ్లలో ఉద్యోగాలివ్వని జగన్.. ఇప్పుడు డీఎస్సీపై లేనిపోని డ్రామాలు: యరపతినేని శ్రీనివాసరావు

తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ నేతలకు ప్రజా సమస్యలపై నిజంగా గౌరవం, ధైర్యం ఉంటే సభకు దూరంగా ఉండటం మాని వెంటనే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు.రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ విషం చిమ్ముతోందని యరపతినేని మండిపడ్డారు. ఎంపికైన డీఎస్సీ విజేతలు స్వయంగా వచ్చి నియామక ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, సజావుగా జరిగిందని చెబుతున్నా ప్రతి విషయాన్ని చెడుగా చూపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నాయకత్వంలో ఇంకా మార్పు రాకపోవడం విచారకరమన్నారు. నిత్యం శవ రాజకీయాలు చేస్తూ పరామర్శల పేరుతో వ్యవస్థలను, పోలీసులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తమ హయాంలో హత్యా రాజకీయాలను ప్రోత్సహించిన వైసీపీ నేతలు, కూటమి ప్రభుత్వంపై అలాగే అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

దళిత వర్గానికి చెందిన మహిళా హోం మంత్రిని అవమానించడం రాజకీయ సంస్కారానికే మచ్చ అని అన్నారు. నంద్యాలలో నాడు చంద్రబాబును కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా అరెస్టు చేసిన చరిత్ర ఉన్న జగన్, ఇప్పుడు తమ పార్టీ నేత విరూపాక్షికి నోటీసులు ఇవ్వాలని చెప్పడం ఆయన ద్వంద్వ విధానాలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఇలాంటి పోకడలు పోతున్న వైసీపీ త్వరలోనే రాజకీయాల నుంచి కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని యరపతినేని వ్యాఖ్యానించారు.

# ప్రతి నీటి బొట్టూ భారత్‌కు రెడ్‌లైన్.. 'సింధూ జలాల'పై పాక్ ప్రధాని ప్రేలాపనలు

తామే గెలిచామంటూ పాక్ ప్రధాని అసత్యాలు వల్లెవేశారు. అందువల్లే 'సింధూ జలాల'ను భారత్ ఏకపక్షంగా నిలిపివేసిందని నిరాధార ఆరోపణలు చేశారు.2025 ఏప్రిల్‌లో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అనంతరం.. పాక్‌తో ఉన్న సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీంతో అక్కడ వ్యవసాయంతో పాటు తాగునీటిపై తీవ్ర ప్రభావం పడుతోంది. సింధూ జలాలను విడుదల చేయాలని పదేపదే పాక్ డిమాండ్లు చేస్తోంది. అయితే నీరు, రక్తం కలిసి ప్రవహించలేవనీ, సీమాంతర ఉగ్రదాడులను ఆపితేనే ఈ అంశంపై ఆలోచిస్తామని భారత్ ఇప్పటికే స్పష్టంగా చెప్పింది. ఏ అంతర్జాతీయ ఒప్పందమైనా దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్నట్లు తేలితే.. ఒక సార్వభౌమ దేశంగా దానిని రద్దు చేసే హక్కు భారత్‌కు ఉందని పేర్కొంది.

# ఆరోగ్య సమస్యల కట్టడికి జాయింట్ టాస్క్‌ఫోర్స్

సదస్సులో నిపుణుల సూచనలను క్రోడీకరించి దేశమంతటా వర్తించేలా సమగ్ర నమూనా రూపొందిస్తాం' అని తెలిపారు. స్థూలకాయం, మెటబాలిక్ సమస్యలు వ్యక్తిగతమైనవిగా కాకుండా జాతీయ సవాలుగా భావించి కట్టడి చర్యలు చేపట్టాలని సీఐఐ ఏపీ ఛైర్మన్ ఎస్.నరేంద్రకుమార్ సూచించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ చక్రధర్‌బాబు, సీఐఐ పూర్వ ఛైర్మన్ వి.మురళీకృష్ణ, సీఐఐ డైరెక్టర్ ఇ.బి.రాజేశ్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఆగస్టు 14)

యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 70 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 42 లక్షల 90 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తారని అన్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం వెలుగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన చంద్రబాబు నాయుడే ఈ నెలాఖరులో ప్రాజెక్టును ప్రారంభించనున్నారని తెలిపారు. ప్రతి టీడీపీ కార్యకర్త పార్టీకి కృతజ్ఞతతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జ్ చిట్యాల వెంగల్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 14)

గిద్దలూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు నిర్వహించిన "హర్ ఘర్ తిరంగా ర్యాలీ" లో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ వేలాది మంది పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో పాటు గిద్దలూరు నియోజకవర్గం, పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా విద్యార్థినిలు జాతీయ జెండాతో చేసిన నృత్యంఅందరిని ఎంతగానో ఆకట్టుకుంది అనంతరం జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ యువత ముందుకు సాగాలని ఈ దేశ భవిష్యత్తు మీ చేతిలో ఉందని మీరు ఒక లక్ష్యం కలిగి దాని పై శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని తెలిపారు. ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీ అంతా భారత్ మాతాకీ జై అంటూ దేశభక్తి గేయాలు, నినాదాలతో దారులు అన్నీ మార్మోగాయి.

# శ్రీ నాగమయ్య అభయ గణపతి సీతల పరమేశ్వరి దేవస్థానంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 14)



గిద్దలూరు పట్టణంలోని రేడియో బావి సెంటర్‌లో ఉన్న శ్రీ నాగమయ్య అభయ గణపతి సీతల పరమేశ్వరి (బొడ్రాయి) దేవస్థానం 10వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు స్వామివారిని దర్శించుకుని హోమగుండంలో



గంధం, నవధాన్యాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి ఆశీర్వచనాలు అందజేశారు. దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువ, పూలమలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గిద్దలూరు మండలం ప్రముఖులు, పట్టణ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉత్సహంగా సాగిన బ్యాట్మెంటన్ పోటీలు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఒంగోలు ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

గత మూడు రోజులుగా ఒంగోలు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో జరుగుతున్న యోనెక్స్ సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ 2026 అండర్ 19 బాలి బాలికల ఛాంపియన్ షిప్ పోటీలు.శుక్రవారం జరిగిన మ్యాచ్ లలో బాల బాలికల మిక్సడ్ డబుల్స్,సింగిల్స్ మ్యాచ్ లు నువ్వా నేనా అన్నట్లు సాగాయి. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొని క్రీడాకారులను ఉత్సహపరిచారు.







ప్రకాశం జిల్లా లో అత్యుత్తమ శిక్షణ, ఆధునిక సౌకర్యాలు, వసతులు, నిపుణుల పర్యవేక్షణతో కూడిన లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీలో అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో టోర్నమెంట్స్ నిర్వహించే సౌకర్యం మన జిల్లా ఒంగోలు లో ఉండటం విశేషం అని అన్ని వసతులతో స్టేడియం నిర్మించి అచ్యుత్తమ, ఔత్సహిక క్రీడాకారులను శిక్షణ ఇచ్చి బ్యాడ్మింటన్ క్రీడాకారులను దేశానికీ అందిస్తున్న లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళికృష్ణను మాగుంట శ్రీనివాసులురెడ్డి, దామచర్ల జనార్దన్ అభినందించారు. అనంతరం మాగుంట, దామచర్ల ఇద్దరు కలసి స్వయంగా బ్యాట్ పట్టుకొని డబుల్స్ మ్యాచ్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సహపరిచారు. ఈ



కార్యక్రమంలో ప్రకాశం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు లక్షారెడ్డి, కార్యదర్శి పి విజయకృష్ణ, లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళి కృష్ణ, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రఘుబాబు, అశోక్‌రెడ్డి, దండు శ్రీనివాసరావు, నితిన్‌రెడ్డి, కొణిజేటి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
02.08.26 ఆదివారం



# పట్టాదారు పాస్‌పుస్తకం కోసం లంచం

### వీఆర్వోను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ

### పుల్లలచెరువు మండలం గంగవరంలో ఘటన

**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఆగస్టు 14)**

మండలంలోని గంగవరం గ్రామంలో పట్టాదారు పాస్‌పుస్తకం జారీ చేసేందుకు లంచం డిమాండ్ చేసిన వీఆర్వోను ఏసీబీ అధికారులు శుక్రవారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఘటన చోటుచేసుకుంది. ఏసిబి డిఎస్పీ రామకృష్ణుడు మాట్లాడుతూ గంగవరం గ్రామానికి చెందిన రైతు ద్రోణాదుల వీరాంజనేయులు తనకు వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరుపై నమోదు చేయించుకుని కొత్త పట్టాదారు పాస్‌పుస్తకం పొందేందుకు 2026 జూన్‌లో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో) ఎస్కే మహాభాషను సంప్రదించినట్లు తెలిపారు. ఈ పని చేసేందుకు వీఆర్వో రూ.30 వేల లంచం డిమాండ్ చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆ మొత్తాన్ని ఫోన్ పే ద్వారా ఇచ్చినట్లు రైతు తమకు ఫిర్యాదు చేశారన్నారు. అయినప్పటికీ భూమిని తన పేరు పై నమోదు చేయకుండా, పట్టాదారు పాస్‌పుస్తకం జారీ చేయకుండా ఇంకా రూ.20 వేలు లంచం ఇవ్వాలని వీఆర్వో డిమాండ్ చేసినట్లు రైతు తెలిపారన్నారు. దీంతో వీరాంజనేయులు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. రైతు ఫిర్యాదు పై ప్రాథమికంగా సమాచారం సేకరించిన ఏసీబీ అధికారులు శుక్రవారం వలపన్నారు. రైతు వీరాంజనేయులు నుంచి వీఆర్వో మహభాష లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ పి రామకృష్ణుడు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**లంచం అడిగితే ఏసీబీకి ఫిర్యాదు చేయాలి**

ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు చేయించుకునేందుకు అధికారులు లేదా సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా ఏసీబీని సంప్రదించాలని డీఎస్పీ రామకృష్ణుడు సూచించారు. లంచం డిమాండ్ చేసే అధికారులు, సిబ్బందిపై ఏసీబీకి సమాచారం అందించాలని ఆయన కోరారు.



Transaction Successful
08:28 AM on 06 Jun 2026

Paid to
SHAIK MAHABASHA ₹30,000
XXXXXX1238@indianbank

Sent to : UPI
• XXXXXX1238@indianbank

Transfer Details
PhonePe Transaction ID
T2606060828434171319665
Debited from
XXXXXXXXX716986 ₹30,000
UTR: 695408075896

Paid using PhonePe UPI.
Explore the app now:

# ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేని వాళ్ళు కూడా మాట్లాడుతున్నారు

### డీఎస్సీ దీక్షలు చేసిన వారిలో ఒక్కరు బాధితులు లేరు
### అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు
### ఇప్పుడేమో మావిగన్
### అభివృద్ధిని చూసి వైసిపి వాళ్ళకి పిచ్చి పట్టింది
### మీడియా సమావేశంలో వైసిపి పై ఫైర్ అయిన దామచర్ల

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 14)**

వైసిపి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు, ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు, ఇప్పుడేమో కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల ఉద్యోగాలు ఇస్తే, అడ్డుకునేందుకు కోర్టును ఆశ్రయించింది, కోర్టు మొట్టికాయలు వేస్తే ఇప్పుడేమో దొంగ దీక్షలను చేస్తుంది, ఈ దీక్షలలో ఒక్కరైనా బాధితులు ఉన్నారా అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు



# కడప ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌కు అరుదైన గౌరవం

### దేశంలోనే టాప్ 100 పోలీసు అధికారుల్లో ఒకరిగా ఎంపిక



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 14)**

వైఎస్ఆర్ కడప జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌కు జాతీయ స్థాయిలో అరుదైన పురస్కారం లభించింది. దేశంలో అత్యుత్తమ పోలీసు నాయకత్వాన్ని గుర్తించే ఫేమ్ ఇండియా ఏషియా పోస్ట్ 2026 ఎంపికలో ఆయన భారతదేశంలోని 100 మంది ఉత్తమ పోలీసు చీఫ్‌లలో ఒకరిగా స్థానం సంపాదించారు. కడప జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ నేర నియంత్రణ ప్రజా భద్రత మరియు పారదర్శక పరిపాలన పట్ల ఆయన చూపుతున్న అంకితభావానికి ఈ గుర్తింపు దక్కింది. నివేదికలు క్షేత్రస్థాయి రికార్డులు ప్రజల స్పందన ఆధారంగా ఈ ఎంపిక నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

**సాంకేతికత ప్రజా భద్రతకు ప్రాధాన్యం**

ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ నాయకత్వంలో జిల్లాలో నివారణాత్మక పోలీసింగ్ పెట్రోలింగ్ బలోపేతం సైబర్ నేరాల అదుపు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరిగింది. మహిళలు బాలలు బలహీన వర్గాల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఆయన సాధించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు పట్ల వైఎస్ఆర్ కడప జిల్లా ప్రజలు మరియు పోలీసు సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# అంతర్రాష్ట్ర మోటార్‌సైకిల్ దొంగల ముఠా అరెస్ట్

### కంభం పోలీసుల వలలో 8 మంది నిందితులు
### రూ.17 లక్షలు విలువ చేసే 13 బైక్‌లు స్వాధీనం



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 14)**

వివిధ ప్రాంతాల్లో మోటార్‌సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న 8 మంది సభ్యుల అంతర్రాష్ట్ర ముఠాను కంభం పోలీసులు అరెస్ట్ చేసినట్లు మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. నిందితుల నుంచి సుమారు రూ.17 లక్షల విలువైన 13 చోరీ మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కంభం, బేస్తవారిపేట, మార్కాపురం, నెల్లూరు జిల్లా కావలి రూరల్, బాపట్ల జిల్లా వేటపాలెం పోలీస్‌స్టేషన్ల పరిధితో పాటు తెలంగాణ రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల్ జిల్లా కొదండాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ బైక్‌లు చోరీకి గురైనట్లు పోలీసులు తెలిపారు. మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు మార్కాపురం సబ్ డివిజన్ పోలీస్ అధికారి యు నాగరాజు పర్యవేక్షణలో, కంభం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె మల్లిఖార్జున ఆధ్వర్యంలో కంభం ఎస్ఐ ఏ శివకృష్ణారెడ్డి, బేస్తవారిపేట ఎస్ఐ ఎస్ వి రవీంద్రారెడ్డి, సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం కంభం వై జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా

మిగతా 2లో

# పేస్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో 1000 అడుగుల జాతీయ జెండా తోటి రికార్డ్ స్థాయిలో భారీ ర్యాలీ

### అభినందించిన జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)**

పేస్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులతో 1000 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీని నిర్వహించడం గొప్ప విషయమని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు కాలేజీ యాజమాన్యాన్ని అభినందించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి మినీ స్టేడియం వరకు జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జండా ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ప్రజలందరూ దేశభక్తిని చాటి చెప్పాలని ఆయన అన్నారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థుల్లో దేశభక్తి గురించి దాని యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి కాలేజీలలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని తద్వారా యువతలో దేశభక్తి పెంచడానికి దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ర్యాలీలో పాల్గొన్న పార్లమెంటు (తరువాయి 4లో...)

# హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



## హత్య ఘటన పై ఆరా...

### కేసును త్వరితగతిన ఛేదించాలని సిబ్బందికి అదేశించిన ఎస్పీ
### ఘటన స్థలాన్ని ఇప్పటికే పరిశీలించిన క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్
### హత్య కేసును చేధించేందుకు ఏడు ప్రత్యేక పోలీసు టీంలను ఏర్పాటు

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 14)**

సియస్ పురం పోలీస్ స్టేషన్ పరిధిలోని దర్శిగుంటపేట గ్రామనికి చెందిన పావలి వెంకటసుబ్బమ్మ (62) 13వ తేదీ గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఆమె శరీరం పై ఉన్న బంగారు నగలను తీసుకొనివెళ్ళారు. శుక్రవారం హత్య జరిగిన నేర స్థలానికి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు 2లో

# పేస్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆధ్వర్యంలో 1000 అడుగుల జాతీయ జెండా తోటి రికార్డ్ స్థాయిలో భారీ ర్యాలీ













సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ సమైక్యతను దేశభక్తిని చాటి చెప్పే విధంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. స్వాతంత్రానికి ముందు కన్నా స్వాతంత్రం తర్వాత దేశం అభివృద్ధి చెందిందని ఆయన తెలిపారు. సంక్షేమ అభివృద్ధి పథకాలు సజావుగా సాగుతున్నాయని ఆయన అన్నారు. దేశ, విదేశాలలో ప్రపంచ నలుమూలల స్వాతంత్ర సంబరాలు నిర్వహించుకోవడం గొప్ప విషయం అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు, పేస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర మోటార్‌సైకిల్ దొంగల ముఠా అరెస్ట్






మూడు మోటార్ సైకిళ్ల పై వస్తున్న 8 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు మొత్తం 13 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు వెల్లడైంది. చోరీ చేసిన బైక్‌ల నంబర్ ప్లేట్లు మార్చి వాటిని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పార్కింగ్ చేసిన మోటార్ సైకిళ్ల సైడ్ లాక్‌ను విరగొట్టి, కొంత దూరం నెట్టుకెళ్లి వైర్లను అనుసంధానం చేసి స్టార్ట్ చేసేవారని విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. రాయల్ ఎన్‌ఫీల్డ్, పల్సర్, హీరో తదితర ఖరీదైన మోటార్‌సైకిళ్లను నిందితులు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. చోరీ చేసిన 13 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకుని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు అప్పగించేందుకు చర్యలు చేపట్టారు. కేసులను త్వరితగతిన ఛేదించి 8 మంది నిందితులను అరెస్ట్ చేసి, 13 చోరీ మోటార్‌సైకిళ్లను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని మార్కాపురం సబ్ డివిజన్ పోలీస్ అధికారి అభినందించారు.

### సిబ్బందికి అభినందనలు...

కేసును చేధించి వాహనాలు రికవరీ చేయడంలో ప్రతిభ చూపిన కంభం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లిఖార్జున, కంభం ఎస్ఐ శివ కృష్ణా రెడ్డి, బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రరెడ్డి, కంభం పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్ళు వెంకటేశ్వర్లు, రంగస్వామి, హోమ్‌గార్డ్‌లు లాజర్, పాపారావు, అశోక్, వెంకట రమణలను, బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ అంకయ్య, వెంకటేష్‌లను మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు అభినందించారు.

# హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు






స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న ప్రజలతో మాట్లాడారు. ఈ హత్య ఎలా జరిగింది, తదితర వివరాల పై ఆరా తీశారు. మరోసారి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లచే ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయించారు. ఘటనా స్థలంలోని ఉన్న అన్ని ఆధారాలను జాగ్రత్తగా సేకరించి భద్రపరచాలన్నారు. పాత నేరస్తుల జాబితాను పరిశీలించి ఈ తరహా నేరాలకు పాల్పడే వారి పై లిస్ట్ తయారు చేసి పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఘటన జరిగిన సమయంలో జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించాలన్నారు. ఈ కేసుల్లో గుర్తుంచుకోవలసిన విషయాలు, దర్యాప్తుకు అవసరమైన పలు సలహాలు, సూచనలు అధికారులకు ఎస్పీ తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హత్య జరిగిన వెంటనే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపామని, ఏడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపడుతున్నామని, ఈ కేసును వీలైనంత త్వరగా చేయించడమే పోలీస్ లక్ష్యమని తెలియజేశారు. హత్య జరగక ముందు జరిగిన తర్వాత సమయంలో స్థానికులు ఎవరినైనా అనుమానస్పదంగా గుర్తించినా లేదా ఏదైనా క్లూ వున్నా వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ విషయాలు ఎవరికైన తెలిస్తే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం ఓఎస్డీ (అడ్మిన్) నవజ్యోతి మిశ్రా, కనిగిరి ఇన్‌ఛార్జి డిఎస్పీ పి శ్రీధర్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కనిగిరి సీఐ శ్రీనివాసులు, కందుకూరు సీఐ అన్వర్ బాషా, పొదిలి సిఐ రాజేష్ కుమార్, సిసిఎస్ సీఐ కమలాకర్ రావు, పామూరు సిఐ వినోద్ కుమార్, పలువురు ఎస్ఐలు, క్లూస్ టీం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేని వాళ్ళు కూడా మాట్లాడుతున్నారు

ప్రశ్నించారు. ఒంగోలులో ఒక కార్యక్రమంలో పాల్గొన్న దామచర్ల మీడియాతో మాట్లాడుతూ వైసిపి గత ఐదేళ్ల పాలనలో రూ. 10 లక్షల కోట్లు అప్పు పెట్టి వెళ్లారన్నారు. దానికి వడ్డీ లక్షల కోట్లు కట్టామన్నారు. ఒకపక్క వడ్డీలు కడుతూ, మరోపక్క సంక్షేమ పథకాలు ఇస్తూ, అభివృద్ధి చేస్తూ, ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజా రంజకమైన పాలన అందిస్తున్నామన్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఇచ్చి ఎనిమిది నెలలు దాటితే ఇప్పుడు కలెక్టరేట్ దగ్గర కూర్చొని రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారంటే వీళ్లు ఎటువంటి రాజకీయాలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు అన్నారు. డీఎస్సీ పారదర్శకంగా నిర్వహించారని, పేర్లను ఆన్లైన్లో పెట్టారని, ఎవరెవరు అప్లై చేశారో, ఎవరెవరు సెలెక్ట్ అయ్యారో కూడా ఆన్లైన్లో పెట్టారని వివరించారు. దానిని జగన్ కోర్టుకు పంపించి, నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా చేసేందుకు ప్రయత్నాలు చేశారన్నారు. కోర్టు కూడా వీరు వేషాలను చూసి కేసును కొట్టి వేసింది అన్నారు. పారదర్శకంగా 16 వేల ఉద్యోగాలు వచ్చాయి. ఒంగోలు నియోజకవర్గంలో 38 మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. రిలే నిరాహార దీక్షలు చేసే వారిలో ఒకరైన బాధితులు ఉన్నారా అని ప్రశ్నించారు. వైసీపీ చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరి చేసుకుంటూ వస్తుంటే, పెద్ద మనుషుల్లా మాట్లాడటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. అందుకే వైసిపిని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారన్నారు. ఐదు కోట్ల మంది ప్రజలు ఉండే స్టేట్లో సామాజికార్యం లోకి వస్తే మావిగన్ చేస్తామని చెప్పటం ఏంటని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రిగా చేసి, మళ్లీ ముఖ్యమంత్రి కావాలనుకునే వ్యక్తి ఇలా మాట్లాడతారా అని ప్రశ్నించారు. గతంలో మేము అమరావతి రాజధాని అంటే, నీవు వైజాగ్ అంటూ, కర్నూలు అంటూ, మూడు రాజధానులు ఉంటూ, అమరావతి రాజధానికి ఒక్క పైసా నిధులు ఖర్చు చేయకుండా గాలికి వదిలేసావు అన్నారు. ఇప్పుడేమో మావిగన్ అంటూ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ల రాజకీయంలో ప్రజలకు ఏం వెలగపెట్టారో చెప్పాలన్నారు. ఇసుకకు స్టేట్ వైడ్ గా ఒక పాలసీ ఉందని, దాని ప్రకారమే ధరలు పెట్టారని, నేను పెట్టినవి కావని పేర్కొన్నారు. ఇసుక కొనుగోలు చేసే వాళ్ళు పిచ్చివాళ్లు కాదన్నారు. వాళ్లు నిలదీయరా అని ప్రశ్నించారు. ఇసుక విధానంలో కేవలం ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు మాత్రమే తీసుకుంటున్నాను. ఒంగోలు మున్సిపాలిటీ షాపులు విషయంలో కూడా ఇదే చేశారన్నారు. వీళ్లు అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో అప్పటి ఎమ్మెల్యే షాపుల యజమానులను డబ్బులు కట్టవద్దని చెప్పారన్నారు. ఇవన్నీ పేరుకుపోవడం వల్లనే నేడు ఒక్కొక్కరిని నెత్తిన లక్షల రూపాయల భారాలు పడ్డాయి అన్నారు. ఇప్పటికైనా వైసీపీ వాళ్లు పిచ్చి మాటలు మానుకోవాలని హితవు పలికారు.

# 2003 డీఎస్సీ పాత పెన్షన్ విజయోత్సవ విజయవాడ సభను జయప్రదం చేయండి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)**

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు సీపీఎస్ నుచి ఓపీఎస్ (పాత పెన్షన్) సాధించిన సందర్భంగా యుటీఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో 2003 డీఎస్సీ పాత పెన్షన్ విజయోత్సవ సభను ఈ నెల 16వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు విజయ వాడ లోని రాఘవయ్య పార్క్ ఎదురుగా ఉన్న లిమాకినేని బసవ పున్న య్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించనున్నట్లు యుటీఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై తెలిపారు. 2003 డీఎస్సీ ద్వారా సీపీఎస్ నుంచి ఓపీఎస్ పొందిన ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యా యులందరూ ఈ విజయోత్సవ సభకు ఆహ్వానితులని వారు పేర్కొన్నారు. పాత పెన్షన్ సాధన కోసం యుటీఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో అనేక దశల్లో, వివిధ రూపాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు, నిరసనలు, అమరణ నిరాహార దీక్షలు, పాదయాత్రలు, చలో పార్లమెంట్, సెక్రటేరియట్ ముట్టడి, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పాత పెన్షన్ కోసం జరిగిన పోరాటాల్లో పాల్గొని పోలీసుల అరెస్టులకు గురై, కోర్టుల్లో కేసులు ఎదుర్కొంటూ పోరాడిన ఉపాధ్యాయ యోధులను ఈ విజయోత్సవ సభలో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. అలాగే 2019లో జూా రద్దు కోసం ఏలూరు నుంచి విజయవాడ వరకు నిర్వహించిన మూడు రోజుల మహా పాదయాత్రలో, మూడు రోజుల పాదయాత్రలో పాల్గొన్న యోధులను, 2023లో ఆమరణ నిరాహార దీక్షలో కనీసం రెండు రోజులు పాల్గొన్న వీరులను కూడా ఘనంగా సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. కావున వివిధ మండలాల నుండి పాత పెన్షన్ సాధన పోరాటాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, అలాగే 2003 ఋజ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయోత్సవ సభను జయప్రదం చేయాలని యుటీఎఫ్ నాయకులు కోరారు.

## బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా జేవీ నారాయణ ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 14)
భారతీయ జనతా పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా జేవీ నారాయణ ఎన్నిక కావడం పట్ల గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తూ, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, పార్టీకి ఒక పెద్దదిక్కుగా ఉంటూ జేవీ నారాయణ అందించిన సేవలు ఎంతో విలువైనవని అన్నారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో, కార్యకర్తలను సమన్వయం చేయడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ కోసం పనిచేసే క్రమంలో ఎన్నో సమస్యలు, సవాళ్లు ఎదురైనా వెనుకడుగు వేయకుండా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం ముందుకు సాగారని తెలిపారు. ఆయన సేవలు, నిబద్ధత, కష్టపడే తత్వానికి నేడు స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పదవి దక్కడం సముచితమైన గుర్తింపుగా భావిస్తున్నామని చెప్పారు. "పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసిన మా అన్నగారు జేవీ నారాయణకు ఈ మంచి స్థానం రావడం నాకు వ్యక్తిగతంగా ఎంతో ఆనందంగా ఉంది. ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదిగి పార్టీకి, ప్రజలకు మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అప్పిశెట్టి ఉదయ్ శంకర్ అన్నారు. జేవీ నారాయణకు ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణ బీజేపీ తరఫున, కార్యకర్తల తరఫున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## దేశభక్తి, క్రమశిక్షణతో విద్యార్థులు ముందుకు సాగాలి




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 14)
80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని దేశ నిర్మాణంలో యువత విద్యార్థులు ముందుండాలని గౌతమి విద్యాసంస్థల చైర్మన్ కనుమర్ల గుండారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మార్కాపురంలోని శ్రీ గౌతమి విద్యా సంస్థల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రగతిలో మన వంతు ,దేశ సేవలో మన బాధ్యత, అనే నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. యువత దేశ నిర్మాణంలో కీలక భాగస్వామి కావాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సామాజిక బాధ్యతను కూడా క్రమశిక్షణతో అలవరించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో పనిచేసినప్పుడే సమాజంలో నిజమైన గౌరవం లభిస్తుంది అన్నారు. ఈ సందర్భంగా స్థానిక గౌతమి హై స్కూల్ నుంచి ప్రారంభమై 300 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీగా సుమారు 1000 మంది విద్యార్థులతో స్థానిక దోర్నాల సెంటర్ మీదుగా కంభం సెంటర్ మీదుగా పలు వీధుల్లో తిరంగా ర్యాలీని నిర్వహించడం జరిగినది భారత్ మాతాకీ జై అనే నినాదాలతో జాతీయ జెండాలు పట్టుకొని నినాదాలతో విద్యార్థులు ఉత్సాహంగా తమ దేశభక్తిని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో గౌతమి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ గొలమారి వీరారెడ్డి, ఎం ఆంజనేయులు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ డి రాజశేఖర్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ కె భూషణం, ప్లే స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కడుపు నొప్పితో బాధపడుతున్న నజీరాకు ఎమ్మెల్యే ఏలూరి భరోసా




(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 14)
కడుపు నొప్పితో నిద్రలేని రాత్రులు గడిపిన ఆ నిరుపేద మహిళకు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవ నొప్పికి మందులా పనిచేసింది. చికిత్స ఖర్చు భారంగా మారిన వేళ, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.77,107 చెక్కు అందడంతో ఆ కుటుంబానికి ఊరట లభించింది.పర్చూరు గ్రామానికి చెందిన షేక్ నజీరాకు కడుపు నొప్పి చికిత్స నిమిత్తం ఎల్‌వోసీ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.77,107 చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టితో ఈ ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. పేద కుటుంబానికి అత్యవసర వైద్యానికి ఈ చెక్కు కీలక భరోసాగా నిలిచింది. ఎమ్మెల్యే ఏలూరి సిఫారసుతో మంజూరైన చెక్కును స్థానిక నాయకులు అందజేశారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కోసం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు

**కూటమి రెండేళ్ల పాలనలో రూ.1.49 లక్షల కోట్లతో సంక్షేమం**
**రూ.1.34 లక్షల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు**
**వైసీపీ పాలనలో రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యం**
**గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకే**
**డీఎస్సీపై వైసీపీ నానా యాగీ చేస్తోంది - మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 14)
కూటమి రెండేళ్ల పాలనలో రూ.1.49 లక్షల కోట్లతో ప్రజలకు సంక్షేమం, రూ.1.34 లక్షల కోట్లతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కొండపి మండలం పెరదేపి గ్రామంలో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు మంత్రి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని రెండేళ్లలో అభివృద్ధి బాట పట్టించడం జరిగింది. విద్వేషం, విధ్వంసమే లక్ష్యంగా గత అయిదేళ్ల వైసీపీ పాలన సాగింది. ఇప్పుడు సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని స్థిరమైన అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. గత అయిదేళ్లలో ఎక్కడా కొత్తగా ఒక్క రోడ్డు కూడా వేయలేదన్నారు. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఒక్క పరిశ్రమ తేలేదు. ఈ రెండేళ్లలో రాష్ట్రంలో 3,800 కి.మీ. మేర రోడ్లు నిర్మించాం. గుంతలు లేని రహదారులను నిర్మిస్తున్నాం. రూ.23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించడం జరిగింది. రెండేళ్లలో సంక్షేమానికి రూ.1.49 లక్షల కోట్లు, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.1.34 లక్షల కోట్లు వ్యయం చేశాం. రుణాల రీషెడ్యూల్‌తో రూ.8,269 కోట్లు ఆదా చేశాం. ఉద్యోగుల బకాయిలు రూ.30,849 కోట్లు విడుదల చేశాం. గత ప్రభుత్వ పెండింగ్ బిల్లులు రూ.19,357 కోట్లు చెల్లించాం. వైసీపీ హయాంలో నిలిపివేసిన 86 కేంద్ర పథకాలను పునరుద్ధరించాం. పెండింగ్ లో ఉన్న రూ.8,695 కోట్లు జమ చేసి రాష్ట్రానికి రూ.45,138 కోట్ల మేర నిధులు తెచ్చాం. రాష్ట్ర రాజకీయాల్లోనే కాదు, దేశ రాజకీయాల్లో సైతం సుదీర్ఘ అనుభవం ఉన్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థ నాయకత్వం, పరిపాలన దక్షతతో రాష్ట్రంలోని అన్నింటినీ గాడిలో పెట్టడం జరిగింది. అస్తవ్యస్తమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెడుతున్నారు.

**సంక్షేమం కోసం రూ.1.49 లక్షల కోట్లు**

ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం 2.0, ఎన్టీఆర్ వైద్యసేవ వంటి పథకాల ద్వారా ప్రతి వర్గానికీ మేలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారికి భారీగా నిధులు ఖర్చు చేస్తున్నాం. ప్రజా సంక్షేమానికి రూ.19,100కోట్లు ఖర్చు చేసి 43 లక్షల మంది లబ్దిదారులకు మేలు చేశాం. ప్రజా సంక్షేమానికి రూ.5,730 కోట్లు ఖర్చు చేసి 9 లక్షల మంది లబ్దిదారులకు ప్రయోజనం కల్పించాం. ప్రజా సంక్షేమానికి రూ.32,534కోట్లు ఖర్చు చేసి 1.18 కోట్ల మంది లబ్దిదారులకు మేలు చేశాం, మైనారిటీ వెల్ఫేర్కు రూ.4,856 కోట్లు ఖర్చు చేసి 17 లక్షలకు పైగా లబ్దిదారులకు ప్రయోజనం కల్పించామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసామన్నారు. గ్రూప్ 1 ఉద్యోగాల్లో అక్రమాలు కప్పిపుచ్చుకునేందుకే డీఎస్సీపై వైసీపీ నానా యాగీ చేస్తోందన్నారు. గ్రూప్ 1లో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని మంత్రి స్వామి అన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ పి రాజా బాబు**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఆగస్టు 14)
నేడు జరగనున్న భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒంగోలు నగరం సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ముమ్మర ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు కలసి క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. వేడుకల ప్రాంగణంలో పందాల్స్ నిర్మాణం, వేదిక అలంకరణ, పరేడ్ మార్చ్ ఫాస్ట్ ప్రాక్టీస్, మైక్ సిస్టమ్ మరియు విఐపి, సాధారణ ప్రజల కూర్చునే ప్రాంతాలను వారు నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పండుగను జిల్లా ప్రజలందరూ గర్వించేలా, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేడుకలకు విచ్చేసే ప్రజాప్రతినిధులు, అధికారులు, విలేకరులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రాంగణంలో తాగునీటి సదుపాయం, ప్రాథమిక వైద్య సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ పరేడ్ గ్రౌండ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు



తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపులు, వాహనాల పార్కింగ్ స్థలాల కేటాయింపును క్రమబద్ధీకరించామని, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అమరికలను పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లకు కూడా తావులేకుండా వేడుకలను విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డిఆర్ఓ వెంకట రమణ, జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నూతన పోలీస్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ పి రాజబాబు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు కలిసి పరిశీలించారు.






# మొక్కలు నాటిన అధికారులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 14)
80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గౌరవ ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు పిలుపు మేరకు మండల వ్యవసాయాధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో నీడనిచ్చే మొక్కలను ఉలవపాడు 3 రైతు సేవా కేంద్రం, స్వర్ణ గ్రామ కార్యాలయం ముందు నాటడం జరిగింది. వాతావరణం లో కాలుష్యం పెరిగి వర్షాలు సకాలంలో కురవని పరిస్థితి ఉంది. అలాగే స్వచ్ఛమైన గాలి ప్రతి జీవికి అందాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇంటిముందు, కార్యాలయాల ముందు మొక్కలు నాటాలని తెలియజేసారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి సురేష్ తహసిల్దార్ రవిశంకర్ చేతుల మీదుగా మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.






## దేశ సమైక్యతను, దేశభక్తి భావం నేటి యువతకు తెలిపేలా స్వాతంత్ర్య వేడుకలు

**జిల్లా కలెక్టర్ పి రాజబాబు**





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)
దేశ సమైక్యతను, దేశభక్తి భావం నేటి యువతకు తెలిపే విధంగా 80 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా లలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి రాజబాబు వెల్లడించారు. శు క్రవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించడం భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి రాజబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ తదితరులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఈ నెల పదో తారీకు నుంచి 15వ తారీకు వరకు 80 వ స్వాతంత్ర దినోత్సవశీ సందర్భంగా పలు కార్యక్రమాలైనా సెల్ఫీ వీడియోలు తీయడం, వికసిద్భారత ఆశయంగ వివిధ కార్యక్రమాలను చేయడం జరిగింది అన్నారు. ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగిరే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, జాతీయత భావం, దేశభక్తి భావం సమైక్యతను చాటి చెప్పే విధంగా ర్యాలీలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటి చెట్టు పెరిగే విధంగా వారి ఆశయాలకు అనుగుణంగా సాధన చేయాలి అవసరం ఉందన్నారు. దేశభక్తి భావాలు ప్రతి ఒక్కరిలో ఇనుమడింప చేసే విధంగా స్వయంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ మండల స్థాయిలో కూడా పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి వినోద్ కుమార్, సోషల్ ఫారెస్ట్ అధికారి రాజశేఖర్‌రావు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి








(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఆగస్టు 14)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పట్టణ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలో మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని, మార్కాపురం ప్రాంతం సుభిక్షంగా ఉండాలని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల చివరి నాటికి వెలుగొండ ప్రాజెక్టు నీళ్లు వెలుగొండ సాగర్‌కు విడుదల చేస్తామని, నీటి విడుదలకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉండాలని, ఈ ప్రాంతం సుభిక్షంగా, సస్యశ్యామలంగా వర్ధిల్లాలన్నారు. గత పాలకులు వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిందని కల్లబొల్లి మాటలు చెప్పి పూర్తికాని ప్రాజెక్టును ప్రారంభోత్సవం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత ప్రాధాన్యత గల ప్రాజెక్టుగా వెలుగొండ ప్రాజెక్టును గుర్తించి రూ.3,000 కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టును పూర్తి చేసి ఈ నెల చివరనాటికి వలిగొండ ప్రాజెక్టు నుంచి నీళ్లు ఇస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలు ప్రతి గుడి, చర్చి, మసీదులలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ శ్రేణులు పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్టు అంశంలో
# ధర్నా చేసే అర్హత వైసిపికి లేదు

మీ ప్రభుత్వంలో నిర్వాసితులను పట్టించుకున్నారా ?
పునరావాస కాలనీల్లో వసతులు కల్పిస్తున్నది మేమే
కూటమి ప్రభుత్వంలోనే మూడు కాలనీల్లో అభివృద్ధి
కర్లపాలెంలో పాఠశాల, అంగన్వాడి భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 14)**

రామాయపట్నం పోర్టు కోసం భూములు త్యాగం చేసిన వారిని వైసిపి ప్రభుత్వం సరిగా పట్టించుకోలేదని, వారికి కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరిగిందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. గుడ్లూరు మండలం కర్లపాలెం పునరావాస కాలనీలో 1.10 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, 12 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రం భవనాలను ఆయన గురువారం ఉదయం ప్రారంభించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ఆవులవారిపాలెం, మొండివారిపాలెం కాలనీలు ఏర్పాటు చేసినప్పటికీ మౌలిక వసతులను జగన్ ప్రభుత్వం కల్పించలేదు. కాంపౌండ్ వాల్, స్మశానాల అభివృద్ధి, ఇతర పనులను ఈ ప్రభుత్వంలో పూర్తి చేశాం. కర్లపాలెం కాలనీలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోర్టుకు భూములు ఇచ్చిన వారి బాగోగులు చూసుకోవటం మా బాధ్యత. వైసీపీ ప్రభుత్వంలో ఆ గ్రామాలను ఖాళీ చేయించి చేతులు దులుపుకున్నారు. కానీ మేము వారికి అండగా నిలబడ్డాం. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారాన్ని పెంచి ఇప్పించడం జరిగింది. వీటికి తోడుగా 28 కోట్లతో జెట్టి నిర్మాణాన్ని ప్రారంభించాం. మత్స్యకారులకు దీనివల్ల చాలా ఉపయోగంగా ఉంటుంది. రామయపట్నం పోర్టు విషయంలో ఏదో జరిగిపోతున్నట్లు వైసిపి వారు ఇటీవల ధర్నాలు చేశారు. అసలు వారికి ఆ అర్హత ఉందా? అధికారంలో ఉన్నప్పుడు పునరావాస కాలనీల గురించి ఎందుకు పట్టించుకోలేదు? పేదల పిల్లలందరూ చదువుకోవాలన్నదే మా లోకేష్ ఆలోచన. అందుకే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఒక కోటి పదిలక్షలతో రెండంతస్తుల భవనాన్ని నిర్మించాం. అలాగే 12 లక్షలతో అంగన్వాడి భవనాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చాం. గ్రామస్తుల కోరిక మేరకు స్థానిక పాఠశాలను 7వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేసేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే క్రీడా పరికరాలతో కూడిన గ్రౌండ్ ఏర్పాటు చేస్తాను. కాలనీలో గ్రామ దేవతల ఆలయాలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మత్స్యకారుల పిల్లలు చక్కగా చదువుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలి. రాబోయే నాలుగైదేళ్లలో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలతో పాటు ఉద్యోగాలు కూడా వస్తాయి. కూటమి ప్రభుత్వం చేస్తున్న మేలును అందరూ గుర్తుపెట్టుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పోర్టు ఈఈ రాము, డిఈ మస్తాన్ రావు, డిప్యూటీ డిఇఓ టి రవి, ఎంఈఓ లు హరేరామ్, గోవర్ధన్, పాఠశాల హెచ్ఎం మైఖేల్, గ్రామ టిడిపి అధ్యక్షుడు వేముల స్వామి, పార్టీ నాయకులు అట్లా కోటయ్య, చాపల రమణయ్య, బాలాజీ, ఎస్ఎంసి చైర్మన్ వెంకటేశ్వర్లు, ఏఎంసి వైస్ చైర్మన్ పొట్టేళ్ల మురళి, పార్టీ నాయకులు పోలుగంగు కృష్ణ, షేక్ పెదబాబు, మద్దసాని శ్రీను, వెంకటేశ్వర్లు, చిత్తారి మల్లికార్జున, ఉన్నం వెంకటేశ్వర్లు, దామా వెంకటేశ్వర్లు, మేకల మాల్యాద్రి, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థలో మంత్రి లోకేష్ సంచలన నిర్ణయాలు

డీఎస్సీ పై మాట్లాడే అర్హత వైసిపికి లేదు
ఓర్వలేకే వైసీపీ దుష్ప్రచారం
ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 14)**

విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ సంచలన నిర్ణయాలు తీసుకుంటూ, కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తున్నారని టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రితో సహా ప్రజా ప్రతినిధులు , అధికారులు ప్రభుత్వ స్కూల్స్ బాటపట్టారని ప్రభుత్వ పాఠశాలలో విప్లవాత్మక మార్పులకు మంత్రి నారా లోకేష్ నాంది పలికారని గుర్తు చేశారు. డీఎస్సీ అభ్యర్థులంతా ఉద్యోగాలు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఊరువాడ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకాలు చేస్తుంటే వైసీపీ నాయకుల మాత్రం ప్రభుత్వంపై డిఎస్సీ అభ్యర్థులపై విమర్శలు చేస్తున్నారని ఇలాంటి చర్యలను ప్రజలు హర్షించరని తగిన విధంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇది ఓర్వలేని వైసీపీ, డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ దుష్ప్రచారానికి పాల్పడుతోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను పక్కదారి పట్టించేందుకే వైసీపీ డీఎస్సీ అక్రమాల పేరుతో అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆయన ఆక్షేపించారు. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని జగన్‌కు డీఎస్సీపై మాట్లాడే అర్హతే లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. డీఎస్సీ విజేతలు స్వయంగా ముందుకొచ్చి నియామకాలు పూర్తి పారదర్శకంగా జరిగాయని చెబుతున్నా, వైసీపీ నేతలు మంచిని చెడుగా చిత్రీకరిస్తూ అభివృద్ధిపై విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డీఎస్సీ ద్వారా లక్షా 96 వేల మందికి ఉద్యోగాలు కల్పించారని, ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై బురద జల్లడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. విశాఖ పరిశ్రమలు, అమరావతి అభివృద్ధి విషయంలో వైసీపీ అనుసరించిన వైఖరిని ఆయన తూర్పారబట్టారు. వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలను రాష్ట్ర ప్రజలంతా కళ్లారా చూశారని ఆయన గుర్తుచేశారు.

## అంబేద్కర్ ఆడిటోరియం స్థలాన్ని ఒంగోలు ఎమ్మెల్యే రిలయన్స్‌కు కట్టబెట్టాలని చూస్తున్నారు

**30 ఏళ్ల క్రితం ఒంగోలు నెల్లూరు బస్టాండ్ వద్ద మంజూరైన అంబేద్కర్ ఆడిటోరియం నిర్మించాలి**

**జిల్లా కలెక్టర్ పి రాజా బాబుకు ఫిర్యాదు చేసిన దళిత నేత నీలం నాగేంద్రరావు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)**



30 ఏళ్ల క్రితం ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సమీపంలో మంజూరైన అంబేద్కర్ ఆడిటోరియల్ స్థలాన్ని, రిలయన్స్ కు కట్టబెట్టాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చూస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్రావు జిల్లా కలెక్టర్ రాజా బాబుకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో రాజాబాబును కలిసి అంబేద్కర్ ఆడిటోరియం మంజూరు, మంజూరు నుండి నిధులు మురిగిపోయిన వైనం, రిలయన్స్ కు అప్పగించే కుట్ర గురించి సవివరముగా వివరించారు. 1996వ సంవత్సరంలో జిల్లా కేంద్రమైన ఒంగోలుకు రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆడిటోరియంను మంజూరు చేసిందన్నారు. ఈ అంబేద్కర్ ఆడిటోరియం ఒంగోలు మునిసిపాలిటీ పరిధిలోని నెల్లూరు బస్టాండ్ వద్ద గల మున్సిపల్ ఓపెన్ థియేటర్ స్థలాన్ని కేటాయించారన్నారు. టౌన్ సర్వే నంబర్ 678 లో గల ఎ 1.41 సెంట్లు విస్తీర్ణం గల ఈ స్థలాన్ని ప్రకాశం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారికి మునిసిపాలిటీ వారు అప్పగించారన్నారు. ప్రభుత్వం కూడా ఆడిటోరియం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. కానీ అప్పటి ఒంగోలు మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు అంబేద్కర్ ఆడిటోరియం నిర్వహణ తమకు అప్పగించాలని పేరుకూడా మున్సిపల్ అంబేద్కర్ ఆడిటోరియం డిమాండ్ చేశారన్నారు. కానీ సాంఘిక సంక్షేమ శాఖ వారు తమ శాఖ నిధులతో నిర్మిస్తూ మునిసిపాలిటీ వారికి ఎలా నిర్వహణ అప్పగిస్తా మనటంతో వివాదం చెలరేగిందన్నారు.

ఈ వివాదం దీర్ఘకాలంగా కొనసాగడంతో హైకోర్టులో కూడా సాంఘిక సంక్షేమ శాఖ వారు రిట్ వేశారన్నారు. ఈలోపు అంబేద్కర్ ఆడిటోరియం కు మంజూరు అయిన నిధులు ఎస్సీ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు తమ జీతాలుగా డ్రా చేసుకున్నారన్నారు. అప్పటినుండి అంబేద్కర్ ఆడిటోరియం శంకుస్థాపన చేస్తామని ప్రతి ఎమ్మెల్యే అంబేద్కర్ జయంతి నాడు, అంబేద్కర్ భవన్లో నిర్వహించే సభల్లో చెప్పటం రివాజ్ గా మారిందన్నారు. ఈ వివాదానికి తోడు ఎమ్మార్పీఎస్ వారు అంబేద్కర్ ఆడిటోరియంకు జగజీవన్ రావు పేరు కూడా పెట్టాలని మెలిక పెట్టడంతో ఆడిటోరియం గత 20 ఏళ్లుగా ఆగిపోయిందన్నారు ఈ క్రమంలో 2013 వ సంవత్సరంలో అప్పటి కలెక్టర్ విజయకుమార్ అంబేద్కర్ ఆడిటోరియానికి అప్పటి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి రావెళ్ళ కిషోర్ బాబును పిలిపించి శంకుస్థాపన ఏర్పాటు చేశారన్నారు. అప్పటి తెలుగుదేశం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ముఖ్యమంత్రి పేషికి ఫోన్ చేసి అంబేద్కర్ ఆడిటోరియం శంకుస్థాపన ఆపివేయించి మంత్రి రావెళ్ళ కిషోర్ బాబును అవమానించారు అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏడు కోట్లతో అప్పటి కలెక్టర్ విజయ్ కుమార్ అంబేద్కర్ ఆడిటోరియం స్థలానికి చేసిన శంకుస్థాపన రాళ్లను కూడా ఇటీవల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ తొలగించారన్నారు. అంబేద్కర్ ఆడిటోరియల్ స్థలాన్ని చదును చేసి పడమర వైపు ఉన్న షాపులను ధ్వంసం చేసి రిలయన్స్ సంస్థకు కట్టబెట్టడానికి రంగం సిద్ధం చేశారన్నారు. ఈ రిలయన్స్ సంస్థకు అంబేద్కర్ ఆడిటోరియాన్ని కేటాయించడానికి ఒంగోలు మాజీ మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ మరలా కన్సల్టెంట్గా చేరి ఊహరచన చేస్తున్నారన్నారు. ఒంగోలు మున్సిపల్ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ తక్షణమే అంబేద్కర్ ఆడిటోరియం ప్లాను, సంబంధిత ఫైలు తెప్పించుకొని అంబేద్కర్ ఆడిటోరియానికి శంకుస్థాపన చేయించవలసినదిగా జిల్లా కలెక్టర్ రాజాబాబును విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ ఆడిటోరియం స్థలాన్ని రిలయన్స్ సంస్థకు అప్పగిస్తే సహించేది లేదని దళితులనే కాక అంబేద్కర్ను కూడా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల అవమానించినట్లేనని జిల్లా కలెక్టర్లకు దళిత నేత నాగేంద్రరావు తెలియజేశారు. అంబేద్కర్ ఆడిటోరియం ఫైలు తెప్పించుకొని పరిశీలిస్తానని జిల్లా కలెక్టర్ రాజాబాబు దళిత నాయకులకు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్షులు ధారా అంజయ్య, మాదిగ పరిరక్షణ సమితి నాయకులు పత్రా బంగారం, మాల సభ కన్వీనర్ మురళి, కరుణాకర్ తదితరులు ఉన్నారు.



## బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటీ భూముల పరిశీలన

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 14)**

మండలంలోని బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి కేటాయించిన భూములను శుక్రవారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తొలి విడతగా రూ.25 కోట్లతో ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణాన్ని చేపట్టేందుకు అధికారులు పరిశీలనకు వచ్చారు. జీ+1 విధానంలో భవన నిర్మాణానికి సంబంధించిన స్థల పరిస్థితులు, అవసరమైన మౌలిక వసతులపై అధికారులు పరిశీలించారు. ఈ క్షేత్ర పరిశీలనలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని అధికారులతో కలిసి నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ట్రిపుల్ ఐటీ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.




## అంగన్‌వాడీ హెల్పర్‌కు పదోన్నతికి గ్రీన్ సిగ్నల్
## 14 రోజుల పోరాటానికి విజయం

ప్రమోషన్‌కు ఫైల్ సిద్ధం చేసినట్లు పీడీ ప్రకటన
ఐసీడీఎస్ కార్యాలయం వద్ద రిలేనిరాహార దీక్ష విరమణ





**( షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)**

టంగుటూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పాకల గ్రామం క్రాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టుకు అర్హత కలిగిన హెల్పర్‌కు పదోన్నతి కల్పించాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో చేపట్టిన 14 రోజుల ఉద్యమం ఫలించింది. అన్ని అర్హతలు ఉన్న హెల్పర్ సరస్వతి జ్యోతికి పదోన్నతి కల్పించేందుకు ఫైల్ సిద్ధం చేసి, జిల్లా కలెక్టర్ ఆమోదంతో తదుపరి ప్రక్రియ ప్రారంభించామని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ. పద్మ సునంద ప్రకటించారు. ఒంగోలులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం కొనసాగుతున్న రిలేనిరాహార దీక్షను ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతికి బత్తాయి రసం అందించి విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పి. రాజబాబు ఆమోదంతో ప్రమోషన్ ఫైల్ సిద్ధం చేశామని, కమిటీ ఆమోదం అనంతరం త్వరలోనే పదోన్నతి ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. ఇదే స్ఫూర్తితో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని, సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రాజెక్టు డైరెక్టర్ సానుకూలంగా స్పందించి పదోన్నతికి చర్యలు ప్రారంభించడంపై యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎం. రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ కృతజ్ఞతలు తెలిపారు. టంగుటూరు ప్రాజెక్టు పరిధిలోని పాకల గ్రామం క్రాంతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త పోస్టు ఖాళీగా ఉండగా, 18 ఏళ్లుగా హెల్పర్‌గా పనిచేస్తున్న సరస్వతి జ్యోతికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఆమెకు పదోన్నతి ఇవ్వకుండా రాజకీయ ఒత్తిళ్లతో నిబంధనలకు విరుద్ధంగా నోటిఫికేషన్ జారీ చేశారని యూనియన్ ఆందోళన ప్రారంభించింది . ఈ అంశంపై జిల్లా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్, స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తదితర ఉన్నతాధికారులకు వినతిపత్రాలు అందజేయడంతో పాటు ప్రాజెక్టు డైరెక్టర్‌ను కలిసి సమస్యను వివరించింది. జ్యోతి తో పాటు కొరిశపాడు మండలం దేనువుకొండ, ఒంగోలు మండలం ముక్తినూతలపాడు అర్హులైన హెల్పర్లందరికీ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గత 14 రోజులుగా సీఐటీయు ఆధ్వర్యంలో నిరసనదీక్షలు, అనంతరం రిలేనిరాహార దీక్ష నిర్వహించారు. మధ్యంతరంగా దేనువుకొండ, ముక్తినూతలపాడు హెల్పర్ల విషయంలో ప్రాజెక్టు డైరెక్టర్ పరిష్కారం చూపారు. పాకల అంశం పై హామీ తో తృప్తి చెందని యూనియన్ ఆందోళన కొనసాగించింది. ఉద్యమం పట్ల అధికారులు సానుకూలంగా స్పందించి పదోన్నతి ప్రక్రియ ప్రారంభించడంతో ఆందోళనను విరమిస్తున్నట్లు యూనియన్ నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్. ఇందిరావతి, టంగుటూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు శేషమ్మ, క్రాంతికుమారి, ఒంగోలు ప్రాజెక్టు కార్యదర్శి కె. ఎమిమా, క్రిష్ణవేణి తదితర నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, ఆగస్టు 14)**

నేడు వనిపెంట రేంజ్ అటవీశాఖ అధికారులు మైదుకూరు మండలం, నంద్యాలంపేట పంచాయతీలో జివి సత్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నంద్యాలంపేట అధ్యక్షుల సమక్షంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం, సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులలోనూ, ప్రజలలోనూ అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనిపెంట రేంజ్ అధికారి చలపతినాయుడు, హెడ్ మాస్టర్ జయప్రకాష్‌రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సురేఖ, ఏబీఓ సునీత, సీనియర్ అసిస్టెంట్ దీప్తి, పిడబ్ల్యూ ఓబులేసు పాల్గొన్నారు.

# మానవత్వం మరిచిన కుటమి ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి**

ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు న్యాయం చేసిన తరువాతే నీళ్లు వదలాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 14)

మానవత్వం మరిచిపోయి పీటమెక్కించిన ప్రజలకు అన్యాయం చేయడం మంచి పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. మార్కాపురం పట్టణంలోని ఆయన నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996 శంకుస్థాపన చేసి 2026 లో ప్రారంభించడం సంతోషించదగ్గ విషయమని తెలుపుతూ ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన వారిని వెనువెంటనే కాళీ చేయమనడం సమంజసం కాదని ఆయన ప్రశ్నించారు.చట్ట ప్రకారం ముందస్తుగా నోటీసులు జారీ చేసి ఆరు నెలల సమయం ఇచ్చి తదనంతరం చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతకు ప్యాకేజ్ అందించి, ప్రతి ఒక్కరికి పట్టాలు అందజేసి, పునరావసరాలు అభివృద్ధి చేసి, సమయమిచ్చి వారిని ఆదుకోవాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మానాయక్, గౌస్ మొహిద్దిన్, మాలకొండయ్య, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 14)

బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సోపిరాల గేటు నందు హర్ ఘర్ తిరంగ్ జిల్లా కో కన్వీనర్ మెట్టు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను చేతబూని దేశభక్తిని చాటుతూ జాతీయ జెండాలతో నిర్వహించిన ఈ ర్యాలీ అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఉలిచి ఏసుబాబు మాట్లాడుతూ జాతీయ జెండా ప్రతి భారతీయుడి గర్వానికి, స్వాభిమానానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, జాతీయ స్ఫూర్తిని ప్రజల్లో మరింతగా పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం మండల బిజెపి అధ్యక్షుడు ఉలిచి రాజేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు అనుమాలశెట్టి శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మోటుమర్రి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గృహం దగ్ధం





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఆగస్టు 14)

బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం కోత్తపాలెం పంచాయతీ భాగ్యనగరం నందు శుక్రవారం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కర్రి నరసింహారావు చెందిన గృహం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా కాలి బూడిదైపోయింది.శుభకార్యం నిమిత్తం ఇంటికి తాళం వేసి వేళ్ళాగా అకస్మాత్తుగా అగ్ని ప్రమాదం సంభవించడంతో చుట్టుపక్కల వాళ్ళు గమనించి మంటలను అర్పారు.ఈ ప్రమాదంతో భాదిత కుటుంబాలు రోడ్డున పండిది. ఈ ప్రమాదంలో రొండు లక్షల పైగా సంబవించింది.అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసారు. ఈ సందర్భంగా బాధిత కర్రి నరసింహారావు కుటుంబన్ని స్థానిక కోత్తపాలెం తెదేపా నాయకులు రేవు నాంచర్లు, రాజు ఉదయ్ భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు ఓదార్చి నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు.

# శిక్ష ఫౌండేషన్ సహకారం అభినందనీయం

గ్రంథాలయాన్ని రూ.5 కోట్లతో సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి శిక్ష ఫౌండేషన్ అందిస్తున్న సహకారం అభినందనీయమని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. శిక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయానికి రెండు కంప్యూటర్లు, ఒక స్మార్ట్ టీవీ, ఒక మొబైల్ ఫోన్‌ను అందజేశారు. వాటిని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులకు జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. పలువురు దాతలు ఇప్పటికే సహకరించేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. గ్రంథాలయానికి కొత్త భవనంతో పాటు పాత భవనం కూడా ఉన్నందున రెండింటినీ సమగ్రంగా అభివృద్ధి చేసేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు. గ్రంథాలయాన్ని సుమారు రూ.5 కోట్లతో ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన ఉందన్నారు. భవనాల పరిస్థితి, అవసరాలను పరిశీలించి అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుచిత్రతో కలిసి దీనిపై సమగ్రంగా చర్చించి ముందుకు వెళ్తామని తెలిపారు. గతంలో జేసీ గోపాలకృష్ణ కూడా గ్రంథాలయ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పలుమార్లు చర్చించారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు గ్రంథాలయ అభివృద్ధి ప్రతిపాదనలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. జిల్లాలోని 66 గ్రంథాలయ శాఖలను కూడా దశలవారీగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఒంగోలు గ్రంథాలయంలో డిజిటల్ సదుపాయాల ఏర్పాటుతో పాటు ప్రముఖుల పుస్తకాల విభాగాన్ని ప్రారంభించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పుస్తకాలు చదువుకునేలా, పాఠకులు, వృద్ధులు, వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు అవసరమైన సమాచారాన్ని పొందేలా గ్రంథాలయాన్ని ఆధునికీకరిస్తున్నామని తెలిపారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు సుమారు రూ.6 లక్షలు అవసరమవుతాయని గతంలో చర్చించామని, ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రాష్ట్రంలోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రంగారాయుడు చెరువు వద్ద వాకింగ్‌కు వచ్చే ప్రజల కోసం చిన్న పఠన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వచ్చిన ప్రతిపాదనను కూడా పరిశీలిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అక్కడ పత్రికలు, పుస్తకాలు చదువుకునే సౌకర్యంతో పాటు కాఫీ పాయింట్ ఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు. ప్రజలు కొంతసేపు కూర్చొని పత్రికలు చదువుతూ, సామాజిక అంశాలపై చర్చించుకునేలా ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయానికి రావాల్సిన నిధులు, గతంలో నిలిచిపోయిన బకాయిలు తదితర అంశాలపై పూర్తి వివరాలను సేకరించి పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో నిధులు ఎందుకు నిలిచిపోయాయి, ఏ సంవత్సరంలో నుంచి బకాయిలు ఉన్నాయనే విషయాలను రికార్డుల ద్వారా తెలుసుకోవాలని గ్రంథాలయ చైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్యని కోరినట్లు తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి ఎంపీ, ప్రభుత్వం, స్థానిక సంస్థలు, ప్రజాప్రతినిధులు, దాతలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. ఒంగోలు జిల్లా గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# దివ్యాంగులు గౌరవప్రదంగా జీవించేలా ప్రభుత్వం అవసరమైన సహాయం

రాష్ట్ర సాంఘిక, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి





(షణ్ముఖ వెలుగు, కొండపి, ఆగస్టు 14)

దివ్యాంగులు గౌరవప్రదంగా జీవించేలా ప్రభుత్వం అవసరమైన సహాయం చేస్తుందని రాష్ట్ర సాంఘిక, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. దివ్యాంగులకు ' సామాజిక అధికారిత శివిర్ ' కార్యక్రమంలో భాగంగా జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కొండపిలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 126 మంది లబ్ధిదారులకు రూ.30 లక్షల విలువైన బ్యాటరీ ట్రై సైకిళు ,, మ్యాన్యువల్ ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, ఊత కర్రలు వంటి 207 ఉపకరణాలను పంపిణీ చేశారు. వీటిలో 49 బ్యాటరీ ట్రై సైకిళ్లు ఉన్నాయి. ఈ ఉపకరణాలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా అండగా ఉంటున్నట్లు చెప్పారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 'ఇంద్రధనస్సు' కార్యక్రమాలను అమలు చేస్తున్న తీరును ఆయన గుర్తు చేశారు. దివ్యాంగుల కోసం బాపట్లలో డిగ్రీ కాలేజీని ఈ నెలలోనే ప్రారంభిస్తామన్నారు. త్వరలోనే ఒంగోలు ప్రభుత్వ ఆసుపత్రిలో డిఆర్సి సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు హాస్టలును కూడా ఒంగోలులో నిర్మిస్తామన్నారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో బెరా ఎక్విప్మెంట్ అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎంతో విలువైన కాక్లియర్ మిషన్ ను కూడా ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో రూ.40 లక్షలతో దివ్యాంగుల కోసం ప్రత్యేకముగా లిఫ్ట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన అన్ని కలెక్టర్ కార్యాలయాలలో కూడా లిఫ్ట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 290 దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని, ప్రకాశం జిల్లాలో కూడా 40 పోస్టులను భర్తీ చేస్తున్నామని చెప్పారు. ప్రతి జిల్లాకు రెండు, మూడు చొప్పున ఆటిజం సెంటర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రకాశం జిల్లాలో సింగరాయకొండ గురుకుల పాఠశాలలో ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇతర గురుకులాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నట్లు మంత్రి స్వామి స్పష్టం చేశారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను రూ.3,000 నుంచి రూ.6,000 లకు పెంచామని, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 15 వేల చొప్పున ఇస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలింకో సంస్థ ద్వారా ఇస్తున్న ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగులకు మంత్రి పిలుపునిచ్చారు. బ్యాటరీల స్థానంలో సోలార్ ద్వారా చార్జింగ్ అయ్యే పరికరాలను తయారు చేసేలా కూడా పరిశీలించాలని అలింకో సంస్థను కోరినట్లు చెప్పారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కనిగిరి, గిద్దలూరు, దర్శి, కొండపి నియోజకవర్గాలలోని దివ్యాంగులకు రూ.2.30 కోట్ల విలువైన ఉపకరణాలను పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ఇందులో భాగంగానే కొండపి నియోజకవర్గంలోని లబ్ధిదారులకు ఈ ఉపకరణాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ దిశగా సహాయం చేస్తున్న కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేంద్ర కుమార్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ అర్హులందరికీ ఈ ఉపకరణాలు అందేలా చూస్తామని చెప్పారు. మెరుగైన జీవన శైలికి వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి మాట్లాడుతూ వైకల్యాన్ని చూసి కృంగిపోవద్దని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని దివ్యాంగులలో స్ఫూర్తిని చెప్పారు. జిల్లా దివ్యాంగ సంక్షేమ అధికారి సువార్త అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రవికుమార్, ఎంపీడీవో రామాంజనేయులు, తహసిల్దార్ శ్రీనివాసరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అలింకో ప్రతినిధులు పాల్గొన్నారు.

# దమ్ముంటే అసెంబ్లీకి రండి చర్చించుకుందాం

వైసీపీ ఎమ్మెల్యేలకు సవాలు విసిరిన చీఫ్ విప్ జీవి

గ్రూప్ 1 అక్రమాలకు పాల్పడ్డ జగన్

మెగా డీఎస్సీ పై జగన్ చౌకబారు విమర్శలు మాని ప్రజలకు క్షమాపణ చెప్పాలి



(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఆగస్టు 14)

మెగా డీఎస్సీ పై, కూటమి ప్రభుత్వ చేపడుతున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై వైసీపీ అసత్య ప్రచారాలు మానుకొని దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు సవాల్ చేశారు. శుక్రవారం నూజెండ్ల లో జరిగిన ప్రజా దర్బార్ అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి జాబ్ క్యాలెండర్ అంటూ ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఉన్న ఉద్యోగాలు పీకేసి నిరుద్యోగ వైవతను దగా చేశాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు నేతృత్వంలో మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఓర్వలేని వైసిపి మెగా డీఎస్సీ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ విషం చిమ్మటం దుర్మార్గమన్నారు. నాడు గ్రూపు-1 నియామకల్లో జగన్మోహన్ రెడ్డి భారీ అవినీతి అక్రమాలు, అవకతవకలకు పాల్పడ్డారని అన్నారు. అబద్ధాలు, అసత్యాలు, కుట్రలు, కుయుక్తులకు ఏదైనా ఒక అవార్డు ఉంటే వైసిపి నేతలకు ఇవ్వాలని ఆయన ఎద్దేవా చేశారు. ఎంతో పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీ పై చర్చించేందుకు దమ్ముంటే వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని చీఫ్ విప్ జీవి సవాల్ విసిరారు. ప్రతినెలా జీతాలు తీసుకుంటున్న వైసీపీ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అసెంబ్లీకి రాకపోవడం సిగ్గుచేటు అన్నారు. మాజీ సీఎం జగన్,వైసిపి ఎమ్మెల్యేలు నాయకులు చౌకబారు విమర్శలు మానుకొని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు. సమావేశంలో జివెన్‌పాలెం సొసైటీ చైర్మన్ సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లగడపాటి వెంకట్రావు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగినేని ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ నూజెండ్ల మండల అధ్యక్షులు గంగినేని రాధాకృష్ణమూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

కడప పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 14)

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కడప జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. కడప నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో చేపడుతున్న ముమ్మర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా శుక్రవారం సాయంత్రం అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు. ప్రధాన వేదిక ఆవరణ అతిథుల సీటింగ్ బారికేడింగ్ వాహనాల పార్కింగ్ తాగునీరు విద్యుత్ పారిశుద్ధ్యం, ప్రదర్శన స్టాళ్ల ఏర్పాటును ఆమె క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వేడుకలకు విచ్చేసే ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు మరియు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పరేడ్ గ్రౌండ్ ఆవరణలో పారిశుద్ధ్య లోపాలు లేకుండా చూడాలని అత్యవసర వైద్య సేవలు తాగునీటి సదుపాయం నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు పార్కింగ్ ప్రణాళికలు అమలు చేయాలని పోలీసు అధికారులకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళి, మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, జిల్లా విద్యాశాఖాధికారి షంషీద్దీన్, డిఆర్డిఏ పిడి డాక్టర్ రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ జేడీ సుబ్రహ్మణ్య శర్మ, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ చింతామణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యుగంధర్, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆ తల్లికి 'సీఎం రిలీఫ్‌ఫండ్' అండ

### ఒక్కరోజులోనే వైద్యానికి రూ.5 లక్షల ఎల్‌ఓసి అందించేలా ఎమ్మెల్యే ఏలూరి కృషి



( షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 14)

కూలి పని చేసుకుని బతికే ఆ కుటుంబానికి... తల్లికి క్యాన్సర్ అని తెలిసిన క్షణం భూమి కదిలిపోయినంత పనైంది. చికిత్సకు లక్షల రూపాయలు కావాలంటే, ఆ డబ్బు ఎక్కడ నుంచి తేవాలో తెలియని అయోమయం. కుమారుడి కళ్లలో నిస్సహాయత... తల్లి కళ్లలో భయం. కానీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మానవత్వం ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచింది. ఒక్కరోజులోనే రూ.5 లక్షల చెక్కు వారి చేతికి అందడంతో, ఆ కుటుంబం కళ్లలో ఆనందభాష్పాలు తిరిగాయి. పర్చూరు మండలం చింతకుంటపాలెం గ్రామానికి చెందిన కామేని యశోద (55) గత ఏడాది కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కుటుంబ సభ్యులు ఆమెను గుంటూరులోని ఆర్కా హాస్పిటల్‌కు తీసుకెళ్లగా, పరీక్షల అనంతరం వైద్యులు క్యాన్సర్ గడ్డలు ఉన్నట్లు నిర్ధారించారు. వెంటనే యమునో థెరపీ చికిత్స చేయించాలని సూచించారు. యశోద కుమారుడు కామినేని కృష్ణ రోజువారీ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఈ కుటుంబానికి తల్లి చికిత్స ఖర్చులు భారంగా మారాయి. దీంతో వారు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆశ్రయించారు. బాధిత కుటుంబం పరిస్థితిని అర్థం చేసుకున్న ఎమ్మెల్యే సాంబన్న, తన మానవీయ కోణాన్ని చాటుకుంటూ వెంటనే స్పందించారు. ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షల చెక్కు ఒక్కరోజులోనే మంజూరయ్యేలా కృషి చేశారు. దీంతో యశోద చికిత్సకు అవసరమైన ఆర్థిక భారం తీరింది. పేద ప్రజల ఆరోగ్య అవసరాల పట్ల ఎమ్మెల్యే సాంబన్న చూపుతున్న చొరవ, ఆయన క్యాంపు కార్యాలయం ద్వారా నిత్యం సాగుతున్న సేవా కార్యక్రమాలకు మరో నిదర్శనంగా నిలిచింది.

## మొక్క నాటడం అంటే.. భవిష్యత్తును కాపాడటమే

### 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పచ్చదనం పెంపొందింపునకు జిల్లా కలెక్టర్ పిలుపు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 14)

మనం ఒక మొక్క నాటితే.. భావితరాలకు ఒక మంచి భవిష్యత్తును అందించినట్లేనని.. పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ బాబు, డిఆర్వో మల్లికార్జునుడు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవనం, భావితరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఆదేశాల మేరకు ఒకరోజు ముందే జిల్లాలో పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి కార్యాలయం, ప్రతి ఇంటి ఆవరణలో వీలైనన్ని మొక్కలు నాటి, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని కలెక్టర్ సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, వాటి పెరుగుదలకు అవసరమైన సంరక్షణ అందించినప్పుడే ఆశించిన ఫలితం సాధ్యమవుతుందన్నారు. పచ్చదనం పెరిగితే వాతావరణ సమతుల్యత మెరుగుపడటంతో పాటు కాలుష్యం తగ్గుతుందని, ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను ప్రభుత్వం చేపట్టే కార్యక్రమంగా మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఛాంబర్లో.. జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న నర్సరీల వివరాలను పొందుపరచిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధిమీనా, డిఎఫ్ఓ రాజశేఖర్ బాబు, డిఆర్వో మల్లికార్జునుడు, సంబందిత ఫారెస్టు రేంజ్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో నాగేశ్వరరావు, ఫారెస్ట్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా స్నాతకోత్సవం

**హాజరైన 1400 మంది విద్యార్థులు**
**అతిథులుగా జేఎన్ టీయూ కాకినాడ వీసి, ఎఫ్‌ట్రానిక్స్ అధినేత**
**ప్రాజెక్టులు, కళాశాల అద్భుతంగా ఉన్నాయన్న వీసీ**
**స్వయంగా వీక్షించి, కళాశాలలో ఉన్న సదుపాయాలపై కితాబు**
**అద్భుతమైన ఎడ్యుకేషనల్ ఎకో సిస్టమ్ నిర్మించిన క్విస్ యాజమాన్యాన్ని అభినందించిన వీసీ**
**క్విస్‌లో ఐడియేషన్, ఇన్నోవేషన్, ఇండస్ట్రియల్ ఇంటరాక్షన్‌తో బోధన ఉందంటూ ప్రశంస**









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2026 స్నాతకోత్సవం (గ్రాడ్యుయేషన్ డే) ఘనంగా నిర్వహించినట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి తెలియజేశారు. బీటెక్ నాలుగు ఏళ్లు పూర్తి చేసుకున్న దాదాపు 1400 మంది విద్యార్థులకు పట్టాలు అందించారు. ఈ కార్యక్రమానికి జేఎన్ టీయూ కాకినాడ ఉపకులపతి ప్రొఫెసర్ చేకూరి శివరామ కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా ఎఫ్‌ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపక అధినేత దాసరి రామకృష్ణ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా వీసి రామకృష్ణ ప్రసాద్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పర్సనల్ డెవలప్మెంట్ సెల్, యోగా హాల్ తో పాటు, స్కిల్ ల్యాబ్ లు ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన వీసీ రామకృష్ణ ప్రసాద్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం అద్భుతమైన టెక్నాలజీ అందుబాటులో ఉందని, దానికి తగ్గట్లుగా తమను తాము మలుచుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచిస్తూ, క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో నూతన టెక్నాలజీలను బోధించేటటువంటి అద్భుతమైన ఎకో సిస్టమ్ ఉందని రామకృష్ణ ప్రసాద్ అన్నారు. ప్రకాశం జిల్లాలో మొట్ట మొదటి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల అయిన క్విస్, జాతీయస్థాయిలో అన్నీ అక్రిడేషన్లు కలిగిన అతికొద్ది కాలేజీల్లో ఒకటని, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యను అందిస్తోందని ప్రశంసించారు. క్విస్ కళాశాల యాజమాన్యం అత్యుత్తమ ఫ్యాకల్టీని, సదుపాయాలను విద్యార్థులకు అందిస్తోందని ప్రశంసించారు. అన్ని వనరులను సక్రమంగా అందించడం వల్లే ఇంతమంది విద్యార్థులు ఉత్తీర్ణులై ఉన్నత స్థానాలకు వెళ్తున్నారని అన్నారు. కళాశాలలోని ఐడియా ల్యాబ్, స్కిల్ ల్యాబులు, ప్రాజెక్ట్ ల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. విద్యార్థులు అద్భుతంగా ప్రాజెక్ట్ లను రూపొందించారని, ప్రతి ప్రాజెక్ట్ గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు పరిష్కారం చూపేలా ఉందని కొనియాడారు. రెండో ఏడాదిలోనే విద్యార్థులు అద్భుతమైన ప్రాజెక్ట్ లను రూపొందించేలా ఇక్కడి విద్యాబోధన ఉండటం ప్రశంసనీయం అని అన్నారు. క్విస్ కళాశాలలో ఉన్న వనరులను సక్రమంగా వినియోగించుకుంటే మీరు కెరీర్ లో కచ్చితంగా సక్సెస్ అవుతారని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. క్విస్ లో చదివిన పూర్వ విద్యార్థుల పేర్లను ప్రస్తావిస్తూ వారంతా ఉన్నత స్థానాల్లో ఉన్నారని, ఎంతోమంది ఎంట్రప్రెన్యూర్లుగా కూడా ఎదిగారని వారి నుంచి మీరంతా స్ఫూర్తి పొందాలని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం మాట్లాడిన గౌరవ అతిథి దాసరి రామకృష్ణ విద్యార్థులకు అనేక సూచనలు చేశారు. ఏఐ మనల్ని శాసించడం కాదని, ఏఐని వాడుకుని మనం ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా సృష్టించే స్థాయికి ఎదగాలని అన్నారు. క్విస్ లో ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగేలా ఎన్నో అద్భుత వనరులు ఉన్నాయని, వాటిని వినియోగించుకుని ఎంట్రప్రెన్యూర్లుగా మారాలని అన్నారు. విద్య, పరిశోధన, పరిశ్రమలతో అనుసంధానం, నైపుణ్యాభివృద్ధి వీటన్నింటిని సమన్వయం చేసుకుంటే అత్యుత్తమ అవకాశాలు పొందవచ్చని తెలియజేశారు. అనంతరం మాట్లాడిన క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి దేవి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి దూర దృష్టితో అద్భుతమైన విద్యావిధానాన్ని రూపొందించారని అన్నారు. తద్వారా క్విస్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి రంగంలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నారని చెప్పారు. 1289 ప్లేస్మెంట్స్ తో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల టాప్ లో ఉందని గుర్తుచేశారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, కల్చరల్స్, స్పోర్ట్స్ తదితర అంశాల్లో సైతం విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. గ్రాడ్యేయేషన్ ప్రొటోకాల్ లో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, వారిని గ్రాడ్యుయేట్లుగా ప్రకటించారు. దాదాపు 1400 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు అందించారు. పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పట్టాతో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. 2026 స్నాతకోత్సవ కార్యక్రమానికి కళాశాల ఈఈఈ హెచ్‌వోడీ డాక్టర్ పి అరుణ్ నంబి కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల డైరెక్టర్లు, డీన్‌లు, హెచ్‌వోడీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన సదుపాయాల పై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## వందేమాతర గర్వంతో ఎగిసిపడిన త్రివర్ణజెండా

# నిండుకున్న దేశభక్తితో విద్రోహాన్ని తరిమికొట్టాలి

### తిరంగ్ ర్యాలీలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 14)

80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వందేమాతర గర్వంతో ఎగిసిపడిన త్రివర్ణ జెండా పురవీధుల్లో రెపరెపలాడింది. శుక్రవారం విద్యా సంస్థలు, యువత, అధికారులు, కూటమి పార్టీల శ్రేణులు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు తలపెట్టిన హర్ ఘర్ తిరంగ్ ర్యాలీలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుకు స్థానిక రింగ్ రోడ్డు నుంచి 1000 మీటర్ల భారీ జాతీయ జెండాతో విద్యార్థులు కదిలిరాగా, తిరంగ్ జెండాలను చేతపట్టిన జనం భారత్ మాతాకీ జై అంటూ ముందుకు అడుగులు వేశారు. ఒకవైపు ఉవ్వెత్తున ఉప్పొంగిన దేశభక్తి, మరోవైపు సందడిగా జయహో అంటూ దేశభక్తి గేయాల డీజే మోతలు, యువత బైక్ ర్యాలీ నడుమ వడ్డె ఓబన్న విగ్రహం, అంబేద్కర్ సెంటర్ మీదిగా ర్యాలీ బస్టాండ్ సెంటర్ వరకు సాగింది. జాతీయపితా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం బస్టాండ్ సర్కిల్ లో విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 80 ఏళ్ళ స్వతంత్ర భారతంలో విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా ఉన్నప్పటికీ కులాలు, మతాలకు అతీతంగా దేశ సమగ్రతకు కట్టుబడి కలిసిమెలసి ఉంటున్నామన్నారు. స్వదేశంలోనే ఉంటూ కుటీల రాజకీయంతో దేశద్రోహులుగా మారి ప్రతిష్టతను దెబ్బతీసేలా కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు. నిరసనలు పేరుతో ఢిల్లీలో కాక్రోచ్, కాంగ్రెస్ పార్టీలు చేస్తున్న రాద్ధాంతం ప్రజలు చీదరించుకుంటున్నారని విమర్శించారు. భారత కీర్తి పతాకాన్ని ప్రపంచ నలుమూలలు చాటి చెప్పేందుకు 12 ఏళ్లుగా ప్రధాని మోదీ అహర్నిశలు పాటుపడుతున్నారని చెప్పారు. ప్రపంచ దేశాలకు ధీటుగా విద్యా, విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో తనదైన ముద్రవేసుకుంటూ కూటమి ప్రభుత్వం దేశాన్ని వినూత్నంగా ముందుకు తీసుకుపోతోందని ఉద్ఘాటించారు. భారత దేశం అన్నీ రంగాల్లో పోటీపడుతూ.., శత్రుదేశాలకు అందని స్థాయిలో పురోగమిస్తోంది వివరించారు. యువత నిండుకున్న దేశ భక్తితో అప్రమత్తంగా ఉండి సరిహద్దుకు అవతల ఉన్న శత్రువులతో, స్వదేశీ విద్రోహులతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ గబ్రూనాయక్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, తహశీల్దార్ కిరణ్ కుమార్, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.





## అదరహో గీతం... అబ్బురపరిచిన చిన్నారుల విన్యాసాలు





(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, ఆగస్టు 14)

మెదరమెట్లలో ప్రఖ్యాతి చెందిన రాధాస్ గీతం హైస్కూల్ ప్రిన్సిపాల్ రాధా ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకంతో తిరంగా ర్యాలీ కనుల పండుగగా జరిగింది. పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మండల విద్యాశాఖ అధికారి పున్నయ్య జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ మల్లికార్జునరావు, ఎస్సై రమేష్ బాబులు ముఖ్య అతిథులుగా ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులలో చైతన్యాన్ని నింపుతూ స్వాతంత్ర సమరయోధుల పోరాటాలు గురించి వారు విద్యార్థులకు, గ్రామస్తులకు వివరించారు. తొలుత బస్టాండ్ సెంటర్ వద్ద విద్యార్థిని, విద్యార్థులు చేసిన పలు విన్యాసాలు కళ్ళు చెమిరేల అందరినీ ఆకట్టుకున్నాయి. వందేమాతరం, భారత్ మాతాకీ జై అనే నినాదాలతో విద్యార్థులు హోరెత్తించారు. జాతీయ పతాకం రెపరెపలాడుతూ కనుల విందు చేసింది. ఈ సందర్భంగా సిఐ మల్లికార్జునరావు, ఎస్సై రమేష్ బాబులు మాట్లాడుతూ సమరయోధుల పోరాట ఫలితంగా స్వాతంత్రాన్ని సంపాదించుకున్నామని చెప్పారు. ఆ మహనీయుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. గాంధీ సూచించిన శాంతి, అహింస మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు సతీష్, ఉపాధ్యాయ సిబ్బంది బృందం, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌సిసి క్యాడెట్ల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా విజయవంతం

### ఎన్‌సిసి అధికారి డాక్టర్ మొర్రి పిచ్చయ్య







(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 14)

గిద్దలూరు పట్టణంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లస్‌లో చదువుతున్న ఎన్‌సిసి విద్యార్థుల చేత 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యాశాఖ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఎన్‌సిసి అధికారి డాక్టర్ మొర్రి పిచ్చయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి నాగభూషణ్‌రెడ్డి హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ యం సిద్దేశ్వర శర్మ మాట్లాడుతూ ప్రతి ఇంటి పై జాతీయ జెండా రెప, రెపలాడాలని, భారతదేశ ఔన్నత్యాన్ని చాటాలన్నారు. విద్యార్థులు ర్యాలీ చేస్తూ ప్రజలకు జాతీయ జెండా ప్రాముఖ్యతను, దేశభక్తి, జాతీయ ఐక్యతకు సంబంధించిన నినాదాలతో పోరెత్తించారు. జాతీయ జెండాలను గిద్దలూరు పట్టణంలో పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రసూల్, ఉపాధ్యాయ సిబ్బంది శ్రీరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, పీరయ్య, స్వామి కుమార్, విజయ్ కుమార్, శోభారాణి, వెంకాయమ్మ, మరియంబీబీ, భారతి, ఎన్‌సిసి, భారత స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.


Printed by O Radhakrishna Dass On behalf of HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published from Dr.No. 4-255, PANDARIPURAM CHILAKALURIPET H/O, PURUSHOTHA PATNAM CHILAKALURIPET, GUNTUR, ANDHRA PRADESH - 522616. Mobile : 9494177939, RNI : APTEL/25/A2455, E-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీతో దేశభక్తి చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 14)
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాలతో శుక్రవారం ప్రజా రవాణా శాఖ, ఏపీఎస్ఆర్టీసీ కనిగిరి డిపో ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తిని చాటుతూ ఆర్టీసీ ఉద్యోగులు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. "వందేమాతరం", "హర్ ఘర్ తిరంగా", "ఘర్ ఘర్ తిరంగా" జోహార్ స్వాతంత్ర సమరయోధులకు జోహార్, భారత్ మాతకి జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ,స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, జాతీయ జెండాపై గౌరవాన్ని చాటుతూ దేశభక్తి స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా డిపో ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్స్, గ్యారేజ్ సిబ్బంది, ట్రాఫిక్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ డిపో క్లర్కులు, డ్రైవర్లు, కండక్టర్లు, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, గుడ్ హెల్ప్ ఎన్‌జిఓ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబులేసునిపల్లె హత్య కేసులో నిందితుడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 14)
ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో తన ఇంటి ముందు నిద్రిస్తున్న కొమ్ము ఇమ్మానుయేలు అనే వ్యక్తి పై అదే గ్రామానికి చెందిన కొమ్ము కుమార్ బాబు అనే వ్యక్తి గొడ్డలితో దాడి చేసి హత్య చేసిన ఘటనపై మృతుని తండ్రి కొమ్ము ఏసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుర్గి పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నెల 13వ తేదీన దర్యాప్తు అధికారి కారెంపూడి ఆవుల భాస్కర్ నిందితుడు కొమ్ము కుమార్ బాబును అరెస్ట్ చేసి, కోర్టు, మాచర్ల వారి ఎదుట హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. నేరము జరిగిన వెంటనే స్పందించి ముద్దాయిని అరెస్ట్ చేసి జైలుకి పంపటంతో ఉన్నాతాధికారులు భాస్కర్‌ని, దుర్గి, గోపాల్‌ని, దుర్గి సిబ్బందిని అభినందించారు.

## ఎస్ఎస్ఎన్ వాలంటీర్ల తిరంగా ర్యాలీ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 14)
స్థానిక ముంగమూరు రోడ్ లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల చీూా వాలంటీర్లు జాతీయ సేవా పథకం లో భాగంగా తీరంగా ర్యాలీ మరియు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని కళాశాలలో ఆటల పోటీలు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై. సత్యనారాయణ రెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి దేశభక్తి స్ఫూర్తిని చూపాలని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమమును ప్రజలందరూ విజయవంతం చేయాలని, అలాగే విద్యార్థిని విద్యార్థులు చదువు తో పాటు ఆటలపోటీలలో పాల్గొని తమలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయాలని తెలియాచేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, అధ్యాపకులు ఆర్ జోసెఫ్, కే చిరంజీవి, షేక్ కాశీంబాష, డి హనుమారెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వేతో సమగ్ర భూ సమస్యలకు సత్వర పరిష్కారం
# మున్సిపల్, రెవిన్యూ రివ్యూలో ఎమ్మెల్యే జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 14)



కూటమి ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేతో సమగ్ర భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, శాఖలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా చర్యలు తీసుకోవాలని తహశీల్దారులకు సూచించారు. రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యలపై సత్వర పరిష్కార మార్గాలు వెతకాలని కోరారు. రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ వంటి పథకాలపై అవగాహన పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పట్టణంలో ఆనాడు టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు. సమీక్ష అనంతరం ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-2019 టీడీపీ ప్రభుత్వంలో దాదాపు 25 వేల కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించామని, తరువాత అధికారంలోకి వచ్చిన సైకో ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించి, అరాచకాన్ని పెంచిపోషించిందని ఆరోపించారు. రాష్ట్ర సంపదనలు లూటీ చేసి, ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం ఉగ్రవాది జగన్ రెడ్డి అని ధ్వజమెత్తారు. వెంటిలేటర్ పై ఉన్న అన్నీ రంగాలను పుంజుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశ్రమించని పోరాటం చేస్తున్నారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో విద్య వ్యవస్థ అత్యంత బలంగా తయారు అవుతోందని చెప్పారు. ఇంటింటికీ తెలుగుదేశం ప్రచారంతో ప్రజలకు చేసిన మంచిని వివరిస్తున్నామని చెప్పారు. మాచర్ల నియోజకవర్గంలో ఒక ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని వెల్లడించారు. త్వరలో మొదటి ఫేజ్ కింద 500 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా ఉపాధి రంగం ఈ ప్రాంతంలో ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయపురిసౌత్ నందు నిర్మాణం అవుతున్న ఎయిర్ పోర్ట్ తో టూరిజం మరింత వృద్ధి చెందుతుందన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కృషితో సాగు, తాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటునట్లు చెప్పుకొచ్చారు. బుగ్గవాగు రిజర్వాయర్, మల్లవరం మేజర్ ఆయకట్టు రైతులకు సాగునీటిని పుష్కలంగా అందించేందకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని అన్నీవిధాలు సర్వనాశనం చేసి, రోడ్డెక్కి ధర్నాలు చేయడానికి జగన్ అండ్ బ్యాచ్ కు సిగ్గులేదని ఎద్దేవా చేశారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మొక్కలను నాటిన ఎమ్మెల్యే జూలకంటి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 14)




ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణంను కాపాడాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పిలుపునిచ్చారు. 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శ్రీ రామకృష్ణ సేవాసమితి మాచర్ల వారీ ఆధ్వర్యంలో మాచర్ల మున్సిపల్ శాఖ వారి సహాయంతో మాచర్ల జూనియర్స్ జడ్జ్ కోర్టు దగ్గర నుండి మార్కెట్ యార్డువరకు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని శ్రీ రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై ముందుగా శ్రీరామ కృష్ణ సేవాసమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి, సభ్యులతో కలసి మొక్కలను నాటారు. అనంతరం బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు . వర్షాభావ పరిస్థితులు వల్ల , ఎల్‌నినో ప్రభావము వల్ల ప్రజలు వర్షాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్క చోట మొక్కలు నాటి వారిని సంరక్షించే బాధ్యతను చేపట్టాలని బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. రైతులు తమ పొలాల్లో కూడా తప్పనిసరిగా చెట్లు నాటుకొని ఉన్న చెట్లను, అడవులను నాశనం చేయకుండా కొత్త మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తిని, క్రమశిక్షణ ను పెంపొందించుకునీ మహానుభావుల సాధించినటువంటి స్వతంత్రాన్ని నవభారత నిర్మాణం వైపు తీసుకెళ్లాలని కోరారు. అంతేకాకుండా దేశభక్తి, క్రమశిక్షణలో భాగంగా మొక్కలను నాటాలని వాటిని సంరక్షించాలని, ప్లాస్టిక్ పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. తమకు పల్నాడు జిల్లా దిశ కమిటీ మెంబర్గా ఇచ్చిన తర్వాత మొట్టమొదటి కార్యక్రమంగా ఈ మహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పచ్చని చెట్లు, గలగల పారే సెలయేర్లు, పచ్చని పంట పొలాలు ప్రకృతి మనకు ఇచ్చిన సంపదని ఈ సంపదను భావితరాల వారికి అందించి పర్యావరణాన్ని కాపాడి మహానుభావులు కలలుకన్న నవభారత నిర్మాణానికి నాంది పలకాలని గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం శ్రీ రామకృష్ణ సేవాసమితి సభ్యులందరూ మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి మార్కెట్ యార్డ్ వరకు రోడ్డు కిరువైపులా వంద మొక్కలను నాటారు. కొన్ని రోజుల తర్వాత రాయవరం జంక్షన్ వరకు రోడ్డు కి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి వేణుబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహరావు, గబ్బురు నాయక్, టిడిపి నాయకులు కేశవరెడ్డి, శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు పి హరిబాబు, ఎం పాపిరెడ్డి, మెట్టు రఘురామిరెడ్డి, వై నాగశంకర్‌రెడ్డి, సత్యనారాయణరాజు, రాజారావు, సుందరమ్మ, సంగీత ఉపాధ్యాయులు షేక్ చిన లాల్ సహిబ్, తదితరులు పాల్గొన్నారు.

# నాదనాగేశ్వర్ స్వామి దేవస్థానం చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

(షణ్ముఖ వెలుగు, ఖాజీపేట, ఆగస్టు 14)



మండలంలోని నాదనాగేశ్వర్ స్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా గంగవరం సూర్య సుమన్‌రెడ్డి నియమితులయ్యారు. శుక్రవారం నిర్వహించిన చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన చైర్మన గంగవరం సూర్య సుమన్ రెడ్డితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, దేవస్థానం అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాదనాగేశ్వర్ స్వామి దేవస్థానం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని, ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేవస్థానం పరిశుభ్రత, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆలయ పరిసరాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నూతన చైర్మన్, పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పనిచేస్తూ దేవస్థానం ప్రతిష్టను మరింత పెంచాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భక్తుల సేవే పరమావధిగా భావించి, ఆలయ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. నూతన చైర్మన్ గంగవరం సూర్య సుమన్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ఆశీస్సులు, సహకారంతో దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, దేవస్థానం అధికారులు, పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.





## అల్లాడిన నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి చొరవతో ఆరోగ్య భరోసా



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, ఆగస్టు 14)
కొడుకు ఆరోగ్యం కోసం అప్పు పుట్టక అల్లాడిపోయిన ఆ తండ్రికి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవ కొండంత అండగా నిలిచింది. రెక్కాడితే గానీ డొక్కాడని బతుకుల్లో, కొడుకు లివర్ సమస్యతో మంచం పట్టిన వేళ దిక్కుతోచని ఆ కుటుంబానికి, ఎమ్మెల్యే సాంబన్న చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.3,50,771 అందడంతో ఆ కళ్లలో ఆనందభాష్పాలు తిరిగాయి. పర్చూరు గ్రామానికి చెందిన సారంగం కోటి నిరుపేద కుటుంబం. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ఆయనకు, 18 ఏళ్ల కుమారుడు సారంగం శ్రీరామ్‌కు లివర్ సంబంధిత సమస్యలు తలెత్తడంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. చికిత్స ఖర్చులు భరించే స్తోమత లేక ఆ కుటుంబం కంటిమీద కునుకు లేకుండా గడిపింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెంటనే స్పందించారు. ఆయన చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.3,50,771 ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరైన చెక్కును స్థానిక టీడీపీ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపదలో ఉన్న తమకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాపట్ల రెడ్ క్రాస్ భవనంలో ఉచిత హోమియో వైద్య శిబిరం




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 14)
శుక్రవారం బాపట్ల జిల్లాలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంనందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారి సౌజన్యంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ , జిల్లెలమూడి ప్రభుత్వ హోమియో వైద్యురాలు డాక్టర్ ఐనాపురపు భువనేశ్వరి రోగులను పరిశీలించి, అనంతరం ఉచిత హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ ఉచిత హోమియో వైద్య శిబిరంలో అన్ని రకాల దీర్ఘకాలిక మరియు తరుణ వ్యాధులకు, అలాగే వీటితో పాటు ఎక్కడా తగ్గని మొండి వ్యాధులకు అత్యుత్తమైన ప్రభుత్వ హోమియో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, కావున బాపట్ల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత హోమియో వైద్య శిబిర సేవలను వినియోగించుకొని, సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక 'ఇండియన్ పోలీస్ మెడల్' కు ఏపీ పోలీస్ అకాడమీ అసిస్టెంట్ కమాండెంట్ సయ్యద్ మహబూబ్ బాషా ఎంపిక

(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఆగస్టు 14)



రెండు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో విశిష్ట, ప్రశంసనీయమైన సేవలు అందించిన ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ అసిస్టెంట్ కమాండెంట్ (డీఎస్పీ ర్యాంక్) సయ్యద్ మహబూబ్ బాషాను భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'ఇండియన్ పోలీస్ మెడల్' కు ఎంపిక చేసింది. విధి నిర్వహణ పట్ల అసాధారణమైన అంకితభావం, నిబద్ధత, నిష్కళంకమైన నిజాయితీ ఇంకా ఆదర్శప్రాయమైన వృత్తి నైపుణ్యాన్ని కనపరించినందుకు అత్యున్నతమైన జాతీయ 'ఇండియన్ పోలీస్ మెడల్' పురస్కారంతో సత్కరించనున్నారు. సయ్యద్ మహబూబ్ బాషా 1998లో పోలీసు శాఖలో చేరి, ప్రజారక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ , సంస్థాగత శ్రేష్ఠతకు అంకితమై విశేష సేవలు అందించారు. ప్రస్తుతం ఆయన ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీలో అసిస్టెంట్ కమాండెంట్, డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, పోలీసు అధికారుల శిక్షణ, పరిపాలనా వ్యవహారాలలో కీలక పాత్ర పోషిస్తున్నారు. తన 28 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో కనబరిచిన అచంచలమైన క్రమశిక్షణ, సమర్థవంతమైన నాయకత్వం, కర్తవ్య నిష్టకు ఈ జాతీయ పురస్కారం నిదర్శనంగా నిలిచింది.

# ప్రజల సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపడమే లక్ష్యం




## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

## ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఆగస్టు 14)

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపడమే పీజీఆర్ఎస్ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నూజెండ్ల మండలంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొన్న ఆయన వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఒక్కొక్కరి సమస్యను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, పట్టాదారు పాస్‌బుక్స్ మంజూరు, భూముల రీసర్వే, డీకే పట్టాలు, అన్నదాత సుఖీభవ, పింఛన్లు, విద్యుత్, డ్రైనేజీ, స్మశాన వాటికలకు రోడ్లు, ప్రహరీ గోడలు, పాఠశాల మైదానం పరిశుభ్రత తదితర అంశాలపై ప్రజల నుంచి వినతులు అందాయి. చింతలచెరువు గ్రామానికి చెందిన సంపెంగుల సాంబయ్య తన వ్యవసాయ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులను పరిశీలించి నిబంధనల మేరకు సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జీవీ సూచించారు. త్రిపురాపురం గ్రామానికి చెందిన అమృతపూడి మరియదాసు, అమృతపూడి యేసయ్య, అమృతపూడి సుదర్శనం, అమృతపూడి అంకాలు తమ వ్యవసాయ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు పట్టాదారు పాస్‌బుక్స్ మంజూరు చేయాలని కోరారు. అదే గ్రామానికి చెందిన అమృతపూడి బాబూరావు వ్యవసాయ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వినతిపత్రం అందజేశారు. వీరి భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ చీఫ్ విప్ సూచించారు. రాముడిపాలెం తండాకు చెందిన కె. రాంబాబు నాయక్ గ్రామస్తులకు సంబంధించిన డీకే పట్టాల సమస్యను జీవీ దృష్టికి తీసుకొచ్చారు. బొల్లాపల్లికి చెందిన గుత్తికొండ మేరమ్మ ప్రభుత్వం జారీ చేసిన డీకే పట్టా రద్దుకు సంబంధించిన సమస్యపై అర్జీ అందజేశారు. పూర్తి రికార్డులను పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పమిడిపాడుకు చెందిన కర్నాటి రాజా ప్రతాప్ తన వ్యవసాయ భూమికి రీసర్వే నిర్వహించాలని కోరగా, సంబంధిత సర్వే రికార్డులను పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జీవీ ఆదేశించారు. ములకలూరుకు చెందిన మండ సోమమ్మ అన్నదాత సుఖీభవ పథకం ప్రయోజనం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. అదే గ్రామానికి చెందిన మురికిపూడి నాగేష్ తన వ్యవసాయ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పట్టాదారు పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరారు. నూజెండ్లకు చెందిన ఉయ్యాల సరోజనమ్మ కూడా అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి తన సమస్యను జీవీ దృష్టికి తీసుకొచ్చారు. అర్హత ఉన్నప్పటికీ సాంకేతిక లేదా రికార్డుల సమస్యల కారణంగా ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందకుండా ఉంటే వాటిని గుర్తించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

**పింఛన్లు, మౌలిక వసతులపైనా వినతులు**

నూజెండ్లకు చెందిన అమ్మిరెడ్డి సుబ్బులు కొత్త పింఛన్ మంజూరు చేయాలని కోరగా, పసుపులేటి హనుమంతరావు వృద్ధాప్య పింఛన్‌కు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని అర్జీ అందజేశారు. అర్హతలను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు జీవీ సూచించారు. తెల్లబాడుకు చెందిన రాయల శ్రీకాంత్ స్మశాన వాటికకు రోడ్డు సౌకర్యంతో పాటు ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. రాముడిపాలెం తండాకు చెందిన కేతావత్ సురేష్‌బాబు నాయక్ కూడా తమ గ్రామ స్మశాన వాటికకు రోడ్డు, ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ప్రజల అవసరాలకు సంబంధించిన ఇటువంటి మౌలిక వసతుల ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి న్యాయం జరిగేలా సమస్యను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిపాదనలను పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జీవీ సూచించారు. నూజెండ్లకు చెందిన ఇద్దనపూడి సత్యనారాయణ ఏపీ మోడల్ స్కూల్ మైదానం పరిశుభ్రతకు సంబంధించిన సమస్యను వివరించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేలా వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. నూజెండ్లకు చెందిన ముప్పాళ్ల శ్రీను కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని కోరగా, గోరంట్ల ఆంజనేయులు తమ ప్రాంతంలో కొత్త డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యాసాధ్యాల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని జీవీ అధికారులను ఆదేశించారు.

**అర్జీ ఇచ్చిన ప్రతి ఒక్కరికీ పరిష్కారం కనిపించాలి**

ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు చిన్న సమస్య పరిష్కారం కోసం పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు బాధ్యతగా తీసుకోవాలి. పరిష్కరించగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి. సమయం అవసరమయ్యే సమస్యలపై అర్జీదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలి" అని సూచించారు. రైతులకు సంబంధించిన భూ సమస్యలు, పట్టాదారు పాస్‌బుక్స్, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమస్యలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. "ప్రజల నుంచి అర్జీ తీసుకోవడంతో ప్రభుత్వ బాధ్యత పూర్తికాదు... ఆ అర్జీకి పరిష్కారం చూపినప్పుడే పీజీఆర్ఎస్‌కు సార్థకత వస్తుంది" అని స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని జీవీ ఆంజనేయులు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే పాలన, సమస్యకు స్పందించే యంత్రాంగం, అర్హుడికి ప్రభుత్వ ప్రయోజనం అందించడమే కూటమి ప్రభుత్వ విధానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జి ఎన్ పాలెం సొసైటీ చైర్మన్ ముంద్రు సుబ్బారావు. నూజెండ్ల సొసైటీ చైర్మన్ బి అంజిరెడ్డి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లగడపాటి వెంకట్రావు మరియు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు గంగినేనిరాధాకృష్ణమూర్తి నూజెండ్ల మండల అధికారులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## టిఆర్ఆర్‌లో ఘనంగా తిరంగా ర్యాలీ, స్వాతంత్ర దినోత్సవ ప్రతిజ్ఞ




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 14)

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు మరియు అధ్యాపకులు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు అందరూ కూడా స్వాతంత్ర దినోత్సవ ప్రతిజ్ఞ తీసుకోవడం జరిగింది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు కందుకూరులోని కోవూరు రోడ్లో మానవహారం ఏర్పాటు చేసి జాతీయ సమైక్యతను పెంపొందించే నినాదాలను నినదించారు ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచిగా చదువుకోవడం తోపాటు దేశభక్తితో మెలగాలని, దేశ అభ్యున్నతికి పాటుపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హోమియో డాక్టర్ పి రత్నావళి, ప్రభుత్వ ఆయుర్వేద డాక్టర్ ఆర్‌టియస్ లక్ష్మి కుమారి పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను, ప్రతి విద్యార్థి దేశం పట్ల తమ బాధ్యతను గుర్తించి ఏ విధంగా మెలగాలో వివరించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం మరియు ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె వి పద్మావతి, పిడి కరుణ రత్నకుమార్, అధ్యాపకులు డాక్టర్ ఎన్వి శ్రీహరి, డాక్టర్ పి రాజగోపాల్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఎన్ తిరుపతి స్వామి, బి కమల బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపిని వీడి టీడీపీలోకి 20 కుటుంబాలు చేరిక




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 14)

వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం పేరూరుపాడు గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి వైసిపికి చెందిన సుమారు 20 కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. జీవీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. చేరిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 14)

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. అక్కడున్న మౌలిక వసతులు, భోజనశాల, తాగునీరు, పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. బోధనాపరమైన ఇబ్బందులను విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల కొరతను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పరిషత్తు హైస్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల నిర్మాణాలను పరిశీలించారు. మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులను సమీక్షించారు. ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు ఉన్నారు.

## అంగన్‌వాడీలో ముందస్తు స్వాతంత్ర సంబరాలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 14)

కనిగిరి పట్టణంలోని 9వ వార్డు బిసి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు నిర్వహించారు. శుక్రవారం బిసి కాలనీలోని అంగన్‌వాడీ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. చిన్నారుల ఆటల పోటీలు ఆశక్తిని కలిగించాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం చూసి ఆనందపడ్డారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్ర ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె సుమతి మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడంతో పాటు పరిశుభ్రతకు బిసి కాలనీ అంగన్‌వాడీ కేంద్రం ఆదర్శంగా ఉందన్నారు. అంగన్‌వాడీ లబ్ధిదారులు వారి ఇంటి పరిసరాల్లో కూడా మొక్కలు నాటాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు సూపర్ వైజర్ సుమతి, అంగన్‌వాడీ కార్యకర్త పాలూరి రవికుమారి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దొరసాని, ఆశా వర్కర్ ఆదిలక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గండి వీరాంజనేయస్వామిని దర్శించుకున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

### - ఆలయంలో వైభవంగా పూజలు - పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు

(షణ్ముఖ వెలుగు, వేంపల్లి, ఆగస్టు 14)

రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడుల మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుక్రవారం వైఎస్ఆర్ కడప జిల్లా పర్యటనలో భాగంగా ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు ఈవో అర్చకులు పూర్ణకుంభంతో అత్యంత వైభవంగా స్వాగతం పలికారు. దర్శన అనంతరం మంత్రి స్వామివారి మూలవిరాట్‌కు ప్రత్యేక అర్చనలు ఆకుపూజ తదితర ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని స్వామివారిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆలయ మంటపంలో అర్చకస్వాములు మంత్రికి వేదాశీర్వచనం అందజేయగా అధికారులు స్వామివారి శేషవస్త్రాలు ప్రసాదం, చిత్రపటాన్ని బహుకరించారు. అంతకుముందు



వేంపల్లి నాలుగు రోడ్ల కూడలి హనుమాన్ సర్కిల్ వద్ద మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నాయకులు వేంపల్లి ప్రాంతంలోని మౌలిక వసతులు, పలు సమస్యల పై మంత్రికి వినతిపత్రాలు అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. గండి క్షేత్రంలో పూజల అనంతరం మంత్రి పులివెందులలో నిర్వహించనున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి, వేంపల్లి మండల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.






## నా జిల్లా - నా బాధ్యత అనే భావనతో సమిష్టిగా ముందుకెళదాం

## జిల్లా ప్రజలకు కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, ఆగస్టు 14)

వైఎస్ఆర్ కడప జిల్లాను అభివృద్ధి పథంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు 'నా జిల్లా - నా బాధ్యత' అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ సమిష్టిగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మన ఐక్యతే మన బలమని సమష్టి కృషే భావితరాలకు బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా పురోగతిలో ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు యువత మహిళలు మరియు రైతులు భాగస్వాములు కావాలని కోరారు. అభివృద్ధి అనేది కేవలం ప్రభుత్వంతోనే కాకుండా ప్రజల భాగస్వామ్యంతోనే సంపూర్ణమవుతుందని స్పష్టం చేశారు. పచ్చదనం పరిశుభ్రత విద్య వైద్యం ఉపాధి పారిశ్రామిక ప్రగతి మరియు మౌలిక వసతుల కల్పనకు జిల్లా యంత్రాంగం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తుంచుకుని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.